ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

**బుధవారం, డిసెంబరు 03, 2008**

ఆరవ సమావేశము, సంపుటము **VII** నంబరు 3

సర్వధారి నామ సంవత్సర మార్గశిర శు. 5.

**WEDNESDAY, THE 3rd DECEMBER, 2008**

**SIXTH SESSION, VOLUME VII, NO.3**

12 **AGRAHAYAN, 1930 S.E.**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ డి. నర్శింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహారావు |
| మార్షల్ | : | శ్రీ ఆర్. సీతారామారావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎల్. తిరుమలరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

**బుధవారం, డిసెంబరు 03, 2008**

### విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

2. ప్రకటన ః
 విషయం: శాసన పరిషత్తు ప్రాంగణంలో గ్రంథాలయ ప్రారంభోత్సవం గురించి.

3. సభాసమక్షంలో ఉంచిన పత్రములు ః

4. సంతాప తీర్మానము ః
 విషయం: శాసన సభ మాజీ సభ్యులు శ్రీ గీట్ల జనార్ధనరెడ్డిగారి మృతి పట్ల సంతాప ప్రతిపాదన.

5. సభా కార్యక్రమము ః

6. అర్జీల సమర్పణ ః

7. లఘు చర్చ ః
 విషయం: విద్యార్థులకు ఉపకారవేతనాల పంపిణీ, రుసుము, భోజనశాల ఖర్చుల తిరిగి చెల్లింపు గురించి.
 (కొనసాగింపు)

* * * * *

ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్

బుధవారం, డిసెంబరు 03, 2008

ఆరవ సమావేశపు మూడవ రోజు

*****

( సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు. )

నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు - వాగ్రూప సమాధానాలు

బాలికలకు ఆవాస పాఠశాలలు

Qn No. 21(1921).

మిష్టర్ ఛైర్మన్: క్వశ్చన్ హవర్ ఫస్ట్ క్వశ్చన్ మిష్టర్ పాలడుగు వెంకటరావు. The Member who put the question is not here.

రాష్ట్రంలో నర్సింగు పాఠశాలలు, కళాశాలలు

Qn No. 22(1955).

MR. CHAIRMAN : The Member Sri Dachuri Rami Reddy is here but the Minister for Medical Education is not here.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డి: అధ్యక్షా, మినిష్టర్ గారు రాలేదు గనుక తరువాత ప్రశ్నను తీసుకోండి.

MR. CHAIRMAN: That is not answer to the question.

SRI R.DAMODAR REDDY: No Sir,

శ్రీ ఎం.వి.యస్.శర్మ: అధ్యక్షా, సమాధానం లేదంటే, మేము ఇక్కడ ఎందుకున్నట్లు, మాకు అర్థం కావడం లేదు.

శ్రీ దాచూరి రామిరెడ్డి: కనీసం రేపటికైనా వాయిదా వేయండి.

శ్రీ ఎం.వి.యస్.శర్మ: రేపటికి ఎందుకు వాయిదా వేయాలండి, ఈరోజు సమాధానం చెప్పాలి కదా? They are supposed to answer.

MR. CHAIRMAN: Rami Reddy garu, Minister may be coming.

శ్రీ దాచూరి రామిరెడ్డి: అయితే తరువాత ప్రశ్నను తీసుకోండి.

MR. CHAIRMAN : I am passing over the question.

MR. HAIRMAN: Next 3rd Question, Mr.Padma Raju. Minister for information, where is he?

శ్రీ దామోదర రాజనరసింహ: అధ్యక్షా, సభ్యులు శ్రీ పాలడుగు వెంకటరావుగారు అడిగిన మొదటి ప్రశ్నకు సమాధానం చెపుతాను.

MR. CHAIRMAN: Are you following the proceedings?

SRI DAMODARI RAJANARASIMHA: Yes I am following the proceedings, but Hon'ble Member is not there. So, I am waiting for the member.

MR. CHAIRMAN: It is not correct. When I called the 1st question, the concerned Member is not present I passed from 1st question to the 2nd question. The 1st question is deemed to have been answered. Let the Member know the importance.

For the 3rd Question Minister for Information and Public Relations is not there, answer is not there.

Next Question Pochim Reddy Subba Reddy.

SRI POCHIM REDDY SUBBA REDDY: I put the question Sir.

MR. CHAIRMAN: Minister for Home.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, సమాధానం ఇవ్వాల్సిన మంత్రులు ఇంతవరకూ సకాలంలో రాకపోవడం పట్ల, కౌన్సిల్ మీద వారికున్న గౌరవం ఏమిటో అర్థమవుతున్నది. దయచేసి వారి నుండి ఎక్స్‌ప్లనేషన్ కాల్ ఫర్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

(గౌరవ మంత్రివర్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి సభలోకి వచ్చారు)

MR. CHAIRMAN: I woke up Now Mr. Padmaraju earlier than you. I have given sufficient indication to them. That is enough.

<u>గ్రామ పర్యాటకాభివృద్ధి</u>

ప్రశ్న నెం. 23 (2065)

శ్రీ రుద్రరాజు పద్మరాజు:

గౌరవనీయులైన సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రిగారు దయచేసి, ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) గ్రామ పర్యాటక అభివృద్ధి కోసం ప్రభుత్వం విధి విధానాలను ఖరారు చేసిందా; అయితే, ఆ వివరాలేమిటి?
ఆ) రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులను అమలు పరచడం కోసం ప్రయివేటు రంగం నుండి వచ్చిన ప్రతిస్పందనకు సంబంధించిన వివరాలేమిటి?

సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి (శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డి)

అ) లేదండీ.

ఆ) ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్య (పిపిపి) విధానం క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 ప్రాజెక్టులను ఇచ్చింది. 5 ప్రాజెక్టులు ఇంకా రూపకల్పనలో ఉన్నాయి.

ప్రభుత్వ ప్రయివేటు భాగస్వామ్య (పిపిపి) విధానం క్రింద ఎపిటిడిసి లిమిటెడ్ 9 ప్రాజెక్టులను అమలుపరచింది. 3 ప్రాజెక్టులు రూపకల్పనలో ఉన్నాయి.

అధ్యక్షా, తమరి అనుమతితో ఈ సమాధానం చెప్పిన తరువాత, నేను కొంత ఆలస్యంగా సభకు రావడం వల్ల జరిగిన ఇన్‌కన్వీనియన్స్‌కి నేను తమరి ద్వారా క్షమాపణ చెప్పుకుంటున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు: అధ్యక్షా, మంత్రిగారి సమాధానం ఇస్తూ, పబ్లిక్, ప్రయివేట్ పార్టనర్‌షిప్ లో 15 ప్రాజెక్ట్‌లు ఇవ్వడం, దానిలో 10 ఇప్పటికే పైప్‌లైన్ ఉండడం, 5 వివిధ స్థాయిలలో ఉన్నాయని చెప్పారు, చాలా సంతోషం. ఈరోజు రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో టూరిజం రంగానికి ఒక ప్రత్యేకమైన ప్రతిపత్తిని ఇవ్వడం ద్వారా అటు ముఖ్యమంత్రిగారు, ఇటు సంబంధిత మంత్రిగారైన శ్రీ ఆనం రామ నారాయణ రెడ్డిగారు కూడా త్వరితగతిన టూరిజం మ్యాప్‌లో ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రముఖమైన స్థానాన్ని తీసుకురావడానికి చేస్తున్న కృషి ఎంతైనా అభిలషణీయం, ప్రశంసనీయమని ఈ సందర్భంగా చెపుతున్నాను. మన టూరిజం యొక్క అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈనాడు చూసినట్లయితే, ఆంధ్రప్రదేశ్‌లో అనేకమైన సుందర ప్రదేశాలు వున్నాయి. ఒక ప్రక్క కోస్తా తీరం ఉంది, విశాఖపట్నంగాని, ఇటు కోన సీమ గాని, అనేకమైన ప్రదేశాలు ఉన్నటువంటి ఆంధ్రరాష్ట్రానికి టూరిజం ద్వారా ఆర్థికంగా పరిపుష్టి చేయడానికి అనేకమైన అవకాశాలు ఉన్నటువంటి సందర్భంలో, రాష్ట్రప్రభుత్వం తీసుకున్న ఈ కార్యక్రమాలను ప్రశంసిస్తూ, ఇంకా మరింత ఆకర్షించే విధంగా ఈ టూరిజం డిపార్ట్‌మెంట్ చేస్తుందనే భావనను కలుగజేస్తూ, రాబోయే రోజుల్లో ఈ టూరిజం డిపార్ట్‌మెంట్ యావత్ భారత దేశంలోనే తలమానికంగా చేసేవిధంగా, ఈ ప్రాజెక్ట్స్ అన్నింటికీ కూడా కాస్త వెసులుబాటు ఇచ్చేవిధంగా, అందరినీ ఆకర్షితులను చేసేవిధంగా మరింత సహకారం వారికి అందించాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ గిడుగు రుద్రరాజు: అధ్యక్షా, మా ప్రాంతానికి సంబంధించి ముఖ్యంగా కోనసీమలో, ఈ 15 ప్రాజెక్టులలో ఎవైనా ప్రాజెక్టులు ఉన్నాయా? అదేవిధంగా టెంపుల్ టూరిజం ఏదైనా డెవలప్‌చేసేటువంటి ఆలోచన, ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. ఈ రాష్ట్రానికి ఉన్న హిస్టారికల్ ఇంపార్టెన్స్‌గాని, లేకుంటే సంస్కృతీ సాంప్రదాయలకు సంబంధించిన ఇంపార్టెన్స్‌గాని ఉన్నటువంటి టెంపుల్స్ చాలా ఉన్నాయి. వాటినన్నింటినీ కూడా కలుపుతూ ఏదైనా టెంపుల్ టూరిజం గాని, tourism with

collaboration with the Endowment Ministry గాని అటువంటి ఆలోచన ఏదైనా ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణారెడ్డి: అధ్యక్షా, నాగార్జున సాగర్‌లో మెగా టూరిజం ప్రాజెక్ట్‌లు టేకప్ చేస్తామని గతంలో పర్యటక శాఖామంత్రిగారు విన్నవించియున్నారు. అది నాగార్జున సాగర్ రైట్ బ్యాంక్ సైడ్‌లో ప్రోగ్రెస్ ఎంతవరకు వచ్చిందో, చెప్పవలసినదిగా తమరిద్వారా కోరుతున్నాను.

డా.కె.నాగేశ్వర్: అధ్యక్షా, మనకు 10 th five year plan, 11th five year planను కూడా టూరిజం ఎంప్లాయిమెంట్ ఇంటెన్స్ సెక్టార్‌గా గుర్తించారు గనుక మన రాష్ట్రంలో Religious, Spiritual, Cultural, Infrastructural, Historical, Adventure echo-tourism ఇలా అనేక ఫామ్స్ ఆఫ్ టూరిజం ఉంది. ఒక సమగ్రమైన పాలసీ ప్రభుత్వం ఏమైనా రూపొందించి, ఒక ప్రణాళికను అమలు చేసేందుకు ఏమైనా ప్రయత్నం చేస్తోందా? మనం అనేక అంశాల పైన శాసన సభా సంఘాలు పెట్టాము. రాష్ట్రంలో పర్యాటక రంగ అభివృద్ధి కోసం ఏమైనా శాసన సభా సంఘం పెట్టి, ప్రత్యేకమైన నివేధికను తెప్పించుకొని అమలు చేస్తే, ఉపాధి పెరగడానికి అవకాశం ఉంది గనుక ఆ దిశగా ప్రయత్నం చేసే అవకాశం ఉందా అని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

ఉ. 10.10

శ్రీ ఆనం రాంనారాయణ రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు కోనసీమకు సంబంధించి అడిగారు. రాష్ట్రంలో ఇప్పుడు అమలవుతున్నటువంటి రూరల్ టూరిజం ప్రాజెక్టులో కోనసీమ ప్రాజెక్టు కూడా ఉన్నది. కోనసీమ ప్రాజెక్టులో ఇప్పటికే డిండి ప్రాజెక్టు, శివకోటిలంక, చెంచునాడ, పెదమల్లాం వీటన్నింటిని కూడా కలుపుతూ ఒక కోనసీమ సర్క్యూట్‌ను ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరుగుతోంది. ఈ సంవత్సరంలోనే గత ఆరు మాసాల క్రితమే ఈ యొక్క రూరల్ టూరిజం ప్రాజెక్టు క్రింద కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం అలాగే రాష్ట్ర పర్యాటక అభివృద్ధి శాఖ వాళ్లు ముగ్గురు కలిసి కోనసీమ ప్రాజెక్టును ప్రారంభించుకోవడం జరిగింది. దీనికి హౌజ్ బోట్స్‌ను కూడా అక్కడ ఏర్పాటు చేసి ఇప్పుడు నడపడం జరుగుతోంది. దీన్ని ఇంకా కూడా అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ఇటీవలనే కేరళ పర్యాటక శాఖతో కూడా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ గారు, యం.డి గారు అందరు కలిసి కేరళలో కూడా పర్యటించి రావడం, త్వరలోనే హౌజ్ బోట్స్ అసోషియేషన్ కేరళ రాష్ట్రంలో ఉన్నటువంటి వాళ్లు మన రాష్ట్రానికి వచ్చి ఇక్కడున్నటువంటి పరిస్థితులను వారు అవలోకనం చేసుకొని మన పరిస్థితులకు అనుగుణంగా మొత్తం పర్యాటక శాఖను ఇంకా హౌజ్ బోట్స్ ఇటువంటివి ఏర్పాటు చేయడానికి ప్రయత్నం చేస్తామని, అంగీకరించడం జరిగింది. కాబట్టి కోనసీమ ప్రాజెక్టు ఇంకా ఎక్కువ చేయడానికి ఇప్పటికే ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

అదే విధంగా నాగార్జునసాగర్ ప్రాంతంలో మెగా టూరిజం ప్రాజెక్టు గురించి అడిగారు. ఈ మెగా టూరిజం ప్రాజెక్టును ఏర్పాటు చేయాలనేటటువంటిది ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. గౌరవ ముఖ్యమంత్రి గారు మెగా టూరిజం ప్రాజెక్టుకు నల్గొండ కలెక్టరుకు అటువైపు ఉన్నటువంటి గుంటూరు కలెక్టర్లకు కూడా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దీనికి భూసేకరణ జరగాల్సి ఉంది. నల్గొండ జిల్లా కలెక్టరుకు అలాగే గుంటూరు జిల్లా కలెక్టరుతో మా శాఖ అధికారులు ఇప్పటికే సమాలోచన చేయడం జరుగుతోంది. త్వరలోనే ఆ యొక్క

భూసేకరణ విషయంలో కూడా స్పష్టమైనటువంటి నిర్ణయం వచ్చిన తర్వాత దానికి కావలసినటువంటి మెగా టూరిజం ప్రాజెక్టును అభివృద్ధి చేయడానికి, అక్కడ ఏర్పాట్లు చేయడానికి ప్రయత్నం జరుగుతోంది.

అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే టెంపుల్ ప్రాజెక్ట్స్, స్పిరిటువల్ ప్రాజెక్ట్స్ గురించి పెద్దలు అడగడం జరిగింది. ఇటీవలే మన రాష్ట్రానికి కేంద్ర పర్యాటక శాఖ మంత్రి శ్రీమతి అంబికా సోనీ గారు అలాగే మన రాష్ట్ర ముఖ్యమంత్రి డా.రాజశేఖర్ రెడ్డి గారు సమన్వయంగా వాళ్లు ఆలోచన చేసి మూడు ప్రాజెక్టులను ఇవ్వాళ మన రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది. అందులో మొదటిది చిత్తూరు, నెల్లూరు సర్క్యూట్ క్రింద రెండు జిల్లాలకు కలిపి ఒకటే ప్రాజెక్టు క్రింద ఇచ్చారు. రెండు జిల్లాలలో రూ.23 కోట్లు, రూ.23 కోట్ల రూపాయలతో దాదాపు రూ.46 కోట్ల రూపాయలతో టెంపుల్ ప్రాజెక్ట్సును అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు కూడా మంజూరు అయ్యాయి, నిధులు విడుదల కావడం జరిగింది. దీనితోని ఇటీవలనే కడప జిల్లాకు రూ.36 కోట్ల రూపాయలతో టెంపుల్ సర్క్యూట్స్ క్రింద క్రొత్త ప్రాజెక్టు మంజూరు అయింది. ఇంకా దానికి సంబంధించిన నిధులు కూడా విడుదలవుతున్నాయి. తప్పనిసరిగా ఈ యొక్క ప్రాజెక్టులో ప్రాచీన ఆలయాలను, ప్రధానమైన ఆలయాలకు ఒక గుర్తింపునిచ్చి పర్యాటక ప్రాంతాలుగా వాటిని అభివృద్ధి చేయడం జరుగుతోంది.

అలాగే పర్యాటక శాఖ యొక్క అభివృద్ధి రాబోయే రోజులలో ఇంకా పెద్ద యెత్తున చేసి దీన్ని ఎంప్లాయ్‌మెంట్ ఓరియంటెడ్‌గా కూడా తీసుకోవాలనేటటువంటి సభ్యుల సూచన ప్రభుత్వం తప్పకుండా గుర్తిస్తుంది. ఎందుకంటే పర్యాటక శాఖ అనేది దాదాపు యాభై సంవత్సరాలది. మనకున్నటువంటి ప్రయారిటీస్‌లో పర్యాటక రంగం కొంత వెనుకబడిన మాట వాస్తవం. అయితే గత రెండు మూడు సంవత్సరాలుగా పర్యాటక శాఖకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి నిధులు కూడా అదనంగా ఇచ్చి కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా నిధులు సమకూర్చుకుంటూ పర్యాటక శాఖను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశ్యంతో మన ముఖ్యమంత్రిగారు చాలా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. దాదాపుగా కేంద్ర ప్రభుత్వం నుంచే ఈ సంవత్సరం రూ.80, రూ.85 కోట్ల మేరకు పలు ప్రాజెక్టులలో అంటే ఇవ్వాళ హైదరాబాదులో ఉండే చార్మినార్ ప్రాజెక్టు కాని, కుతుబ్‌షాహీ ప్రాజెక్టు కాని వరంగల్‌లో ఉండే కాకతీయులకు సంబంధించిన ప్రాజెక్టు కాని ఇవన్నీ కూడా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా మనకు ఉన్నటువంటి అవకాశాలను వినియోగించుకుంటున్నాం. దీన్ని భవిష్యత్తులో ఇంకా పెద్ద యెత్తున అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు వచ్చారు, మా ప్రశ్నను తీసుకోండి.

MR.CHAIRMAN:- Mr.Rami Reddy, yourself and Mr.Chukka Ramaiah both of you have put the question. Last time he has telephoned to me and said that he has got a programme at Nalgonda. If you want to put the question now I have no objection. Minister is ready. Your leader wants the question to be postponed and you want to take up the question. I have no problem. Paladugu Venkat Rao garu when the first question is taken-up you are not there. You came late. When the Minister comes late there is a problem. When the member comes late there is no problem at all. Please try to understand.

SRI PUVVADA NAGESWARA RAO:- Sir, Members are free.

MR.CHAIRMAN:-Members are free! Article 19(1) applies to you, not to the Minister! Try to understand Nageshwara Rao garu.

**(INTERRUPTIONS)**

When the first question is taken-up the member who put the question is not there. So, the question is deemed to have been answered. I have announced this in your absence. So, the Minister concerned naturally thinks that the question is deemed to have been answered.

SRI PUVVADA NAGESHWARA RAO:- When the question is deemed to have been answered how are you taking up the same question again sir?

MR.CHAIRMAN:- I am re-opening the question at the request of the member because the Hon'ble Minister also is ready to answer.

**RESIDENTIAL SCHOOLS FOR GIRLS**

Q.No.21(1921)

Sri Paladugu Venkata Rao

Will the Minister for School Education be pleased to state.

a) the number of residential schools for girls in the State:
b) the number of residential school proposed to be established in view of increase in the number of girl students; and
c) the details of the places at which the schools are proposed to be established and the time by which they will be established?

**MINISTER FOR SCHOOL EDUCATION(SRI C.DAMODARA RAJA NARASIMHA)**

a) There are 60 Residential Schools for Girls students functioning in the State under the control of APREI. Society(General 34. BCs 17 and Urdu speaking minorities 09)

b) At present, there are no proposals to establish new Residential Schools for

girl students.

c) Does not arise.

శ్రీ పాలడుగు వెంకట్‌రావుః అధ్యక్షా, చాలా రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నా, ఉన్న వాటిల్లో కావలసిన సౌకర్యాలు లేవు. ల్యాండ్ అయితే ఉంది కాని అందులో ఆడపిల్లలకు సంబంధించి వాటిలో ఫుల్ ఫ్లెడ్జ్‌డుగా ఉంటే తప్ప మనం వాళ్లకు కావలసినటువంటి ఏర్పాట్లు చేయలేం. రిజల్ట్స్ బాగా ఉన్నాయి. అందులో ముఖ్యంగా కావలసినటువంటి ఒక స్కూల్‌ను గురించి కూడా నేను మనవి చేస్తున్నాను. ముసునూరు నూజివీడు కాన్‌స్టిట్యూయెన్సీలో ఉంది. ఇరవై ఏడు ఎకరాల భూమి కావాలని ఇచ్చాం. కాని ఇంత వరకు ఏ రకమైనటువంటి ఫండు ఇవ్వలేదు. అసలు కనీసం ల్యాండ్ కూడా ఇవ్వడం జరుగలేదు. వాళ్లకు కావలసిన ఎమినిటీస్ లేవు. దీని గురించి మంత్రిగారు ఏమైనా ఆలోచన చేస్తారా?

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డిః అధ్యక్షా మంత్రిగారి సమాధానం ముక్తసరిగానే ఉంది. సంతృప్తికరంగా లేదు. అయినప్పటికి కూడా ఆవాస పాఠశాలలు బాలికల కొరకు ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉన్నది. డిమాండ్ ఉన్నప్పటికి కూడా ఇప్పుడు ఉన్నటువంటి పాఠశాలలలో సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల ఈ పాఠశాలల్లో ఎవరైతే మంచి మార్కులు సాధించారో వారిని మాత్రమే ఎంపిక చేస్తారు. ఆ రకంగా ఎంపిక చేసిన బాలికలు మన పాఠశాలల్లో చేరడం లేదు. ఎందుకంటే అక్కడ ఉండే సౌకర్యాలు సరిగా లేవు కాబట్టి తల్లిదండ్రులు మన పాఠశాలల్లో చేర్చడానికి విముఖత తెలియజేస్తున్నారు. అందువల్ల వారిని కోరేది ఒకటే ఉన్న పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించేటటువంటి కార్యక్రమం ఏమైనా తీసుకుంటున్నారా? భవిష్యత్తులో బాలికల కొరకు అదనంగా ఆవాస పాఠశాలలు ఏర్పాటు చేస్తారా?

మూడవది గ్రామీణ ప్రాంతాలలో ఆవాస పాఠశాలలు ఏర్పాటు చేయకపోయినా కనీసం ఉన్నత పాఠశాలలు అయినా ఏర్పాటు చేయాలి. ఎందుకంటే తల్లిదండ్రులు ఎవరైనా గాని వారి బాలికలను వేరే గ్రామాలకు పంపించడానికి ఇష్టపడరు. ఉన్న గ్రామాలలో ఎనిమిదవ తరగతి ప్రారంభిస్తామని స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నప్పటికి కూడా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంత వరకు వాటికి పర్మీషన్ ఇవ్వడం లేదు. గత రెండు సంవత్సరాల నుంచి బాలికల కొరకు ప్రత్యేకంగా పాఠశాలలను తెరవమని అదనంగా ఒక్క పైసా ఖర్చు లేకుండా ఆ యాజమాన్యాలు ముందుకు వచ్చినప్పటికి కూడా ఎందుకు పర్మీషన్ ఇవ్వడం లేదు అనే సమాచారాన్ని తెలియజేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ. 10.20

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, ఈ గురుకుల పాఠశాలలకు భవనాలు లేని సందర్భంలో, గ్రాంటు విడుదల చేయని కారణాన భవనాలు కట్టకుంటే అది ఒక ఇష్యూ అనుకోండి. మూడు, ఐదు కోట్ల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేసినా కూడా, కేవలం అక్కడ స్థలం దొరకడంలేదనే కారణంతో చాలా చోట్ల అంటే ఉదాహరణకు ప్రకాశం జిల్లాలోని సంతనూతల పాడు నందు ప్రభుత్వం మూడున్నర కోట్ల రూపాయల నిధులను మంజూరు చేయడం జరిగింది. దాదాపు రెండున్నర సంవత్సరాల కాలం నుండి స్థలం దొరకడం లేదనే కారణంతో పాఠశాలను నిర్మించుటకు సాధ్యపడడం లేదు. కాబట్టి జిల్లా కలెక్టర్లతో మాట్లాడి, గ్రాంటు రిలీజ్ చేసిన భవనాలకు సంబంధించి స్థల సేకరణ త్వరగా జరిగి వాటిని నిర్మించేటట్టుగా చర్యలు తీసుకుంటారా అని నేను మీ ద్వారా గౌరవ పాఠశాల విద్యా శాఖ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, మంత్రి గారిని ఒకటే ప్రశ్న అడుగుతున్నాను. ఏమిటంటే ఏ.పి.రెసిడెన్షియల్ స్కూల్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్నటువంటి పాఠశాలలు, కస్తూరిభా పాఠశాలలు ఇప్పుడు నెలకొల్పబడినాయి. వాటికి సంబంధించి ప్రతి మండల కేంద్రాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. నా దృష్టికి వచ్చిన అంశమేమిటంటే కడప జిల్లాలోని కలశపాడు నందు క్రొత్తగా ఏర్పాటు చేశారు. ఇంతవరకు అక్కడ భవనం లేదు. భవన నిర్మాణాల నిమిత్తమై ఇచ్చిన గ్రాంటు పరిస్థితి ఏమవుతుందనే విషయాన్ని దయచేసి జిల్లా కలెక్టర్ ద్వారా సమాచారాన్ని తీసుకుని వెంటనే ఆ భవనాలను నిర్మించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి.దామోదర్ రాజనర్సింహ: అధ్యక్షా, పెద్దలు శ్రీ పాలడుగు వెంకట్రావు గారు పాఠశాలల్లో బేసిక్ ఎమినిటీస్ అనేటివి కల్పించాలనే విషయాన్ని ప్రస్తావించారు. అదే రకంగా రెసిడెన్షియల్ స్కూల్స్‌కు, బైఫర్‌కేషన్‌కు, అప్‌గ్రేడేషన్‌కు సంబంధం లేదు. అది వేరే ప్రశ్న, ఇది వేరే ప్రశ్న. అయినా గౌరవ సభ్యులు, శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి గారు వెలిబుచ్చిన అంశం ఏమిటంటే, బైఫర్‌కేషన్, అప్‌గ్రేడేషన్‌ను ప్రభుత్వం ఎందుకు ఆపింది, ఎందుకు చేయడం లేదని అడిగారు. శ్రీ వి. బాలసుబ్రహ్మణ్యం గారు వెంటనే పాఠశాలల భవనాలకు స్థల సేకరణ చేయాలని కోరారు. శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి గారు కస్తూరిభా పాఠశాలల విషయాన్ని ప్రస్తావించారు. ప్రధానంగా రెండవ ప్రశ్నకు సంబంధించి, "the number of residential schools proposed to be established in view of increase of number of girl students", గత నాలుగు విద్యా సంవత్సరాలలో 12 క్రొత్త రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్రంలో ప్రారంభించబడ్డాయి. అంటే డిమాండ్‌కు అనుగుణంగా పాఠశాలలను ఆ రెస్‌పెక్టివ్ జిల్లాల్లో ఏర్పాటు చేయడం జరిగిందని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. అదే రకంగా ఓవర్ ఆల్‌గా ఈ రాష్ట్రంలో బాలికలకు సంబంధించి 372 రెసిడెన్షియల్ స్కూల్స్ వున్నాయని గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ రాష్ట్రంలో నాలుగు సంవత్సరాల కాలంలో మొత్తం మా పరిధిలో వున్న సొసైటీల్లో 12, సోషియల్ వెల్ఫేర్ సొసైటీల్లో ఒకటి, ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీల్లో 3 అంటే మొత్తం 16 క్రొత్త రెసిడెన్షియల్ స్కూల్ సొసైటీలను ప్రారంభించామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇకపోతే బైఫర్‌కేషన్ మరియు బేసిక్ ఎమినిటీస్ విషయానికి వస్తే, పెద్దలు, శ్రీ పాలడుగు వెంకట్రావు గారు చెప్పిన మాట వాస్తవమే. ప్రధానంగా బాలికల రెసిడెన్షియల్ స్కూల్స్‌కు బేసిక్ ఫెసిలిటీస్ ఎంతైనా అవసరం. దానితో నేను ఏకీభవిస్తున్నాను. అందుకు సంబంధించిన నిధులను మంజూరు చేసే కార్యక్రమం ప్రభుత్వ పరిశీలనలో వుంది. ఇకపోతే బైఫర్‌కేషన్, అప్‌గ్రేడేషన్ విషయాన్ని శ్రీ పాటూరు సుధాకర్ రెడ్డి గారు ప్రస్తావించారు. బైఫర్‌కేషన్, అప్‌గ్రేడేషన్ విషయంలో ఇష్టానుసారంగా పోస్టులు సాంక్షన్ వున్నా, సాంక్షన్ లేకున్నా మనం చేసుకుంటూ పోతే, విద్యార్థుల సంఖ్య లేదు, పోస్టులు సాంక్షన్ కాలేదు, కానీ అప్‌గ్రేడేషన్ జరుగుతున్నది. బైఫర్‌కేషన్ జరుగుతున్నది. మనం ఏ పాఠశాలలనైనా అప్‌గ్రేడేషన్ చేయాలన్నా, బలోపేతం చేయాలన్నా, దానికనుగుణంగా పోస్టులను కూడా ప్రభుత్వం సాంక్షన్ చేయాల్సి వుంటుంది. దాన్ని దృష్టిలో పెట్టుకుని బైఫర్‌కేషన్, అప్‌గ్రేడేషన్ చేయాల్సిన అవసరమొస్తే ప్రభుత్వం దానికనుగుణంగా నిర్ణయం తీసుకుంటుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇకపోతే, సభ్యులు, శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం గారు చెప్పిన స్థల సేకరణ విషయంలో కూడా ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని నేను మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఛైర్మన్: నెక్స్టు క్వశ్చన్ నర్సింగ్ పాఠశాలలు, కళాశాలలకు సంబంధించినది. శ్రీ దాచూరి రామిరెడ్డి గారు ప్రశ్న వేయండి.

<u>రాష్ట్రంలో నర్సింగు పాఠశాలలు, కళాశాలలు</u>

ప్రశ్న నెం. 22 (1955)

సర్వశ్రీ దాచూరి రామిరెడ్డి, ఎం.వి.ఎస్.శర్మ, చుక్కా రామయ్య.

గౌరవనీయులైన వైద్య, విద్య, ఆరోగ్య భీమా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ప్రైవేటు, ప్రభుత్వ రంగంలో వున్న నర్సింగ్ కళాశాలలు, పాఠశాలలు ఎన్ని వున్నాయి; అట్టి ఒక్కొక్క సంస్థలో చేర్చుకున్న విద్యార్థులు ఎంత మంది?

ఆ) ఈ సంస్థలలోని కొన్ని సంస్థలు భారతీయ వైద్య మండలి అలాగే పారా మెడికల్ బోర్డు ప్రమాణాలను పాటించడం లేదన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఇ) అయితే, ఈ పరిస్థితిని సరిదిద్దేందుకు అనుసరించిన చర్యలు ఏమిటి?

ఈ) ఈ ప్రైవేటు నర్సింగ్ పాఠశాలలు/కళాశాలలను క్రమబద్ధం చేసేందుకు ప్రభుత్వం ఏదేని యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం జరిగిందా?

ఉ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

<u>వైద్య విద్య, ఆరోగ్య భీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి)</u>

అ) రాష్ట్రంలోని నర్సింగ్ పాఠశాలలు, కళాశాలలు, వాటిలో చేర్చుకున్న విద్యార్థుల సంఖ్యకు సంబంధించిన వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

<u>నర్సింగ్ పాఠశాలలు:</u>

| | పాఠశాలల సంఖ్య | సీట్ల సంఖ్య |
|---|---|---|
| ప్రభుత్వ పాఠశాలలు | 9 | 456 |
| ప్రైవేటు పాఠశాలలు | 309 | 14110 |
| మొత్తం | 318 | 14566 |

<u>నర్సింగ్ కళాశాలలు:</u>

| | కళాశాలల సంఖ్య | సీట్ల సంఖ్య |
|---|---|---|
| ప్రభుత్వ కళాశాలలు | 5 | 219 |
| ప్రైవేటు కళాశాలలు | 168 | ----- |
| ఎన్‌టిఆర్‌యుహెచ్‌ఎస్ భర్తీ చేసినవి | ------ | 2174 |
| మేనేజిమెంటు భర్తీ చేసినవి | ------ | 4335 |
| మొత్తం | 173 | 6728 |

ఆ) విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌పై అడ్మిషన్లలో జరిగిన అనైతిక, అక్రమ ఒప్పందాల విషయమై, హైదరాబాదులోని నైటింగేల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌పై ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నిబంధనల క్రింద కోరిన విధంగా తగినన్ని మౌలిక సదుపాయాలు లేవని, అంతేకాకుండా విద్యార్థులపై యాజమాన్యం వేధింపుల విషయమై ఆరోపణలు అందాయి.

ఇ) విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విషయంలో, విచారణ నివేదికలో పేర్కొన్న వాస్తవాలను పరిశీలించి, విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో చేర్చుకునే సామర్థ్యాన్ని 50 శాతం అంటే; 60 నుండి 30 సీట్లకు తగ్గిస్తూ ప్రభుత్వం శిక్ష విధించింది. ఇందుకు సంబంధించిన ఉత్తరువులు 13-6-2008 తేదీ గల హెచ్ ఎం అండ్ ఎఫ్ డబ్ల్యు శాఖ ఎం ఎస్ నెం. 214 జారీ అయ్యాయి. హైదరాబాదులోని నైటింగెల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విషయంలో, విచారణలు జరపడమయింది. విచారణా నివేదిక ఆధారంగా, విచారణ కమిటీలు ప్రస్తావించిన లోపాల దృష్ట్యా నైటింగేల్ స్కూల్ ఆఫ్ నర్సింగుకు ఇచ్చిన అనుమతిని ఎందుకు రద్దు చేయకూడదో వివరణ ఇవ్వవలసిందిగా కోరుతూ 3-11-2008 తేదీ గల హెచ్ ఎం అండ్ ఎఫ్ డబ్ల్యు(కె2) శాఖ జి.ఓ.ఆర్.టి. నెం. 1660 ద్వారా నియమావళి ప్రకారం యాజమాన్యానికి సంజాయిషీ నోటీసును జారీ చేయడమయింది. యాజమాన్యం నుండి సమాధానం అందింది. దానిని పరిశీలించడమవుతున్నది. తగిన చర్య తీసుకోవడమవుతుంది.

ఈ), ఉ) ఐఎన్‌సి విధించిన మార్గదర్శక సూత్రాలను, డా.ఎన్‌టిఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం, రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు జారీ చేసే శాసనాలను అమలు పరిచేటట్లు చూడడానికి వీలుగా, రాష్ట్రంలోని నర్సింగ్ పాఠశాలలు, కళాశాలలన్నింటి పెన బాధ్యతను నిర్ణయించడానికి, వాటిని నియతకాలికంగా తనిఖీలు జరిపి, నియతకాలిక తనిఖీ, నివేదికలను ప్రభుత్వానికి సమర్పించేందుకు ఆంధ్ర ప్రదేశ్ పారామెడికల్ బోర్డుకు అధికారం ఇవ్వడమయింది. ఇందుకు సంబంధించిన ఉత్తరువులను 13-07-2007 తేదీ గల హెచ్ ఎం అండ్ ఎఫ్ డబ్ల్యు (కె2) శాఖ ఎం.ఎస్.నెం. 237 జి.ఓ.లో జారీ అయ్యాయి.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ : అధ్యక్షా, ఇప్పుడు 13.7.2007 వ తేదిన ఈ నర్సింగ్ పాఠశాలలను పర్యవేక్షించేటటువంటి బాధ్యత ఆంధ్ర ప్రదేశ్ పారా మెడికల్ బోర్డుకు అధికారం ఇచ్చినట్టు సమాధానంలో పేర్కొన్నారు. నియతకాలికంగా తనిఖీలు జరిపి, నివేదికలను ప్రభుత్వానికి ఇవ్వాలని అన్నారు. ఇప్పటికి సంవత్సరం

మీద ఐదు నెలల కాలం పూర్తి కావస్తుంది. ఈ సంవత్సరం ఐదు నెలల కాలంలో ఆంధ్ర ప్రదేశ్ పారా మెడికల్ బోర్డు ప్రైవేటు నర్సింగ్ పాఠశాలల, కళాశాలల విషయంలో తనిఖీలు నిర్వహించి, ఇంతవరకు ఏమైనా నివేదికలు సమర్పించిందా. ఆ నియతకాలికం అనేది ఎన్ని నెలల వ్యవధిలో ఒకసారి వారు తనిఖీ నిర్వహించాలనేది మొదటి సప్లిమెంటరి, రెండవది ఎం.యస్.సి. నర్సింగ్ చదువు పూర్తిచేసి క్వాలిఫై అయినటువంటి వారు నర్సింగ్ కళాశాలల్లో లెక్చరర్లుగా పనిచేయాలి. రాష్ట్రంలో నర్సింగ్ కళాశాలలు 173 వున్నాయి. మాకు తెలిసిన సమాచారం వాస్తవమో, కాదో గౌరవ మంత్రి వర్యులు తెలియజేయాలి. రాష్ట్రంలో 40 మంది ఎం.యస్.సి. నర్సింగ్ చదువు పూర్తి చేసినటువంటి వారున్నారు. వాళ్లందరూ ప్రభుత్వ సర్వీసుల్లో వున్నారు. బయటి నుంచి 173 కాలేజీల్లో ఎం.యస్.సి. నర్సింగ్ చదువు పూర్తి చేసినటువంటి వారిని ఉద్యోగాల్లో నియమించారా. నియమించినట్లైతే, వారి పేర్లు గాని, ఫోటోలు గాని, వివరాలు గాని ఏమైనా ప్రభుత్వం వద్ద వున్నాయా. ఈ ప్రశ్నను ఎందుకు అడుగుతున్నామంటే ప్రభుత్వ సర్వీసుల్లో వున్న వారిని విమాన ఛార్జీలు, ఫైవ్ స్టార్ హోటల్ ఛార్జీలు ఇచ్చి మరీ తీసుకుని వెళ్లి ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ తాలూకు ఇన్స్‌పెక్షన్ వున్న టైమ్‌లో వాళ్లను అక్కడ చూపించి, తిరిగి మరల వాళ్లను వెనక్కు పంపుతున్నారు. ఆ ఒక్కరోజు వాళ్లు టీచింగ్‌లో యాక్ట్ చేస్తున్నందుకు గాను ఒక్కొక్కరికి రూ. 20,000/- లను చెల్లిస్తున్నట్టు మాకు సమాచారం అందింది. ఆంధ్ర ప్రదేశ్ పారా మెడికల్ దృష్టికి ఈ అక్రమం వచ్చిందా? ఈ సంవత్సరంన్నర కాలంలో రాకపోతే వాళ్లు ఏమి చేస్తున్నారనేది రెండవ సప్లిమెంటరి. మూడవ సప్లిమెంటరి ఏమిటంటే కామినేని, అపోలో, యశోద, కేర్ ఇవన్నీ హైదరాబాదు నగరంలో వున్నటువంటి నర్సింగ్ కళాశాలలు. ఆ కళాశాలల్లో ఒక్కొక్క స్టుడెంట్ వద్ద లక్ష రూపాయలకు పైగా డొనేషన్ రూపంలో వసూలు చేస్తున్నారనేటటువంటిది విద్యార్థుల నుండి వస్తున్న ఆరోపణ. ఈ విషయం ఏమైనా ఆంధ్ర ప్రదేశ్ పారా మెడికల్ బోర్డు దృష్టికి వచ్చిందా ? అనేటటువంటిది మా తరువాతి ప్రశ్న. అదే విధంగా కొన్ని నర్సింగ్ కళాశాలలో, స్కూళ్లల్లో, ఉదాహరణకు స్వాతి నర్సింగ్ హోం, తిరుపతి పట్టణం నందు నర్సింగ్ విద్యార్థుల చేత వంటలు వండించడం, బాత్‌రూంలు క్లీన్ చేయించడం వంటి ఎనిమిది గంటల డ్యూటీ వారికి వేస్తున్నారు తప్ప వారికి పాఠాలు చెప్పడం లేదనే ఆరోపణలు మా దృష్టికి వచ్చింది. అందులోని వాస్తవం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా లేదా అనే విషయాన్ని సభకు గౌరవ మంత్రి వర్యులు తెలియజేయాలి. ఆంధ్ర ప్రదేశ్ పారా మెడికల్ బోర్డు గడచిన ఏడాది, నాలుగు నెలల కాలంలో ఎన్ని కళాశాలల తనిఖీ చేశారు, ఏమి చర్యలు తీసుకున్నారనే విషయాలను సభకు తెలియజేయవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి వర్యులను అడుగుతున్నాను.

ఉ. 10.30

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, పారా మెడికల్ బోర్డ్ నివేదిక ఇంకా అందవలసి ఉంది. ఎన్ని స్కూల్స్, ఎన్ని కాలేజీలను తనిఖీ చేశారన్న నివేదికను గౌరవ సభ్యులకు తెలియజేయడమవుతుంది. అదే విధంగా, హైదరాబాద్‌లోని నైటింగేల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినుల్లో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు, ఫిజికల్ సౌకర్యాలు అవసరమైనంత లేవని, నర్సింగ్ స్కూలు నిబంధనల ప్రకారం కూడా లేదని, స్కూలు యాజమాన్యం తమను వేధిస్తూ, ఇబ్బందులకు గురి చేస్తున్నదని, స్కూలు ఆవరణలో నడుస్తున్న రెస్టారెంట్ పనుల్లో విద్యార్థులను డోర్ డెలివరీస్‌కి వినియోగించుకుంటున్నదని, స్కూలు యాజమాన్యంపై ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు వచ్చాయి. ఈ ఆరోపణలపై సమగ్ర విచారణ జరపడమైంది. విచారణలో ఈ నర్సింగ్ స్కూల్ అనుమతి పొందిన ప్రదేశంలో కాకుండా వేరే ఆవరణలో నడుపుతున్నట్లు, మరియు స్కూళ్ళ ఆవరణ 135 మంది విద్యార్థులు ఉండుటకు అనుగుణంగా లేదని, సరైన టీచింగ్ సౌకర్యాలు, హాస్టల్ సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ లేని కారణంగా మరియు ఈ ఆవరణలో ఒక రెస్టారెంట్, ఒక ఆటో మొబైల్ మెకానిక్ షాపు ఉన్నందున వారికి ఇచ్చిన అనుమతిని పునః పరిశీలించమని నివేదికలో విచారణ అధికారి పేర్కొన్నారు అధ్యక్షా. అదే విధంగా ఎంక్వైరీ తరువాత వారు ఇచ్చిన

అనుమతిని ఎందుకు రద్దు చేయకూడదో 15 రోజులలో తెలుపవలసిందిగా సంజాయిషీ కోరుతూ నైటింగేల్ స్కూల్ యాజమాన్యానికి డీ.ఎమ్.ఈ. ద్వారా 03.11.2008 లో G.O.Rt. No. 1660లో నోటీసులో జారీ చేయడమైనది అధ్యక్షా. స్కూల్ యాజమాన్యం సంజాయిషీ కూడా అందింది. ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. ఈ నియమ నిబంధనల మేరకు నైటింగేల్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ మూసివేతపై తగిన చర్యలు చేపట్టడమవుతుంది అధ్యక్షా. అదేకాకుండా డీ.ఎమ్.ఈ. లెవెల్‌లో కూడా మరి ఒక టీమ్ వెళ్ళి దానిని విచారించడం జరిగింది.

ఇవన్నీ విని నేను కూడా స్వయంగా స్కూల్లో తనిఖీ చేయడం జరిగింది అధ్యక్షా. కాని వాళ్ళు పెడతామన్న బిల్డింగ్‌లో కాకుండా వేరే బిల్డింగ్‌లో పెట్టడం, అక్కడ విద్యార్థినులకు కనీసమైన సౌకర్యాలు లేకుండా ఉండడం చూశాము. నేను కూడా స్వయంగా చూడడం జరిగింది అధ్యక్షా. దీనిపై మేము షోకాజ్ నోటీస్ ఇచ్చాము. దానిపైన వెంటనే తగిన చర్యలు తీసుకుంటాము.

అదేవిధంగా ఎం.ఎస్.సీ. టీచర్స్ గురించి పారా మెడికల్ బోర్డ్ నివేదిక అందిన తరువాత తెలుపుతాము అధ్యక్షా. ఈ సెయింట్ జోసెఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్, విశాఖపట్నం గురించి కూడా అడిగారు. హిమాచల్ ప్రదేశ్ నుండి వచ్చిన 18 మంది ఈ స్కూల్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థినులు స్కూలు యాజమాన్యం తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, పరీక్షలకు అవసరమయిన పత్రాలు ఇవ్వడం లేదనీ, డీ.ఎమ్.ఈ.కి తేది10-9-2007న ఫిర్యాదు చేశారు. ఇంతేకాకుండా 14మంది విద్యార్థినులు తమను పరీక్షలకు హాజరయ్యేందుకు అనుమతించవలసిందిగా మరియు ఈ స్కూలు నర్సింగ్ నుండి ఇతర స్కూళ్ళకు మార్చవలసిందిగా హైకోర్టులో కేసు కూడా ఫైల్ చేశారు అధ్యక్షా. హైకోర్టు ఆదేశాల మేరకు వీరి నుండి ఎగ్జామినేషన్ అప్లికేషన్లు తీసుకుని మార్చి 2008 లో జరిగే జనరల్ నర్సింగ్ మిడ్ వైఫరీ స్పోర్ట్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యేందుకు వీలుగా హాల్ టికెట్లను ఇవ్వవలసిందిగా డీ.ఎమ్.ఈ.ని ఆదేశించింది అధ్యక్షా.

శ్రీ దాచూరి రామిరెడ్డి : మీరు ఇచ్చినటువంటి వాటి వివరాలలో 9 మాత్రమే ప్రభుత్వంలో ఉండి, ఎక్కువ భాగం ప్రైవేటులో ఉన్నాయి అని తెలుస్తుంది. డాక్టర్స్ తరువాత నర్సుల పని చాలా కీలకమైనది కాబట్టి ప్రభుత్వ ఆధ్వర్యంలోనే ఎక్కువ కాలేజీలు పెట్టే ప్రయత్నం చేస్తాం అన్నది నెం.1.

ఈ ప్రైవేటు వాళ్ళకు మీరు అన్నీ తనిఖీ చేసి శాటిస్‌ఫై అయిన తరువాతనే పర్మిషన్ ఇస్తే, మీరు పర్మిషన్ ఇచ్చిన కొద్ది రోజులకే మోసాలు జరుగుతున్నట్లుగా, కంప్లైంట్ వచ్చినచోట్ల రెండు చోట్ల యాక్షన్ తీసుకున్నారు. తక్కిన చోట్ల కంప్లైంట్ లేవు అనుకోవాలా? ఈ పారా మెడికల్ ఫోర్స్ తిరగడానికి చాలా రోజులు పడుతుంది కాబట్టి జిల్లా స్థాయిలోనే వీళ్ళని ఎప్పటికప్పుడు పీరియాడిల్‌గా చెక్ చేసే యంత్రాంగాన్నైనా సరే మీరు సృ ష్టించగలరా? ఇప్పుడు ఇకనైనా సరే మీరు పర్మిషన్ ఇచ్చేటపుడు అన్ని నిబంధనలను కఠినంగా పాటిస్తారా?

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, నేను అడిగిన ప్రశ్నకి పారా మెడికల్ ఫోర్స్ తిరగడానికి కాలం ఎంత? ఏడాది, ఐదు నెలల కాలంలో వాళ్ళు రిపోర్ట్ ఇవ్వలేదు. ఏడాది, ఐదు నెలలు కాదా? వాళ్ళకి రెండేళ్ళకో, మూడేళ్ళకో రిపోర్ట్ ఇవ్వమని ఏమైనా వాళ్ళ జీ.వో.లో ఉందా? మంత్రిగారు ఎన్నాళ్ళకోసారి పారా మెడికల్ ఫోర్స్‌ను పరిశీలించి చెప్పాలనేది నేను అడిగినది. దానికి సమాచారం చెప్పలేదు వారు.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, పారా మెడికల్ ఫోర్స్ మామూలుగా కనీసం సంవత్సరానికి ఒకసారి పరిశీలించి, ఎన్ని స్కూళ్ళు, కాలేజీలు తనిఖీ చేశారో అది తయారు చేశారు అధ్యక్షా. అది గౌరవ సభ్యులకు పంపుతానని నేను ఇంతకు ముందే తెలియజేయడమైనది. అదే విధంగా గౌరవ సభ్యులు అడిగారు ఈ నర్సింగ్ స్కూల్స్ ఇచ్చేటప్పుడు మీరు కనీసం ఇన్స్పెక్ట్ చేయరా, చేసిన తరువాత మీరు కంప్లైంట్ వస్తేనే చేస్తారా, ఇంకా ఎన్ని కంప్లైంట్స్ వస్తాయో అని అడిగేరు.

ఈ కాలేజీలన్నీ కూడా ఈ గవర్నమెంట్ వచ్చిన తరువాత పెట్టినవి కాదు అధ్యక్షా. ఇంతకు ముందు గవర్నమెంట్‌లోనే పెట్టినవి. వాటినన్నింటినీ మేము సరిదిద్దే బాటలోనే నడుస్తున్నాం కానీ, ఏదీ కూడా కంప్లైంట్ వస్తే ఇమీడియట్‌గా చర్య తీసుకుని వాటిని మూసివేసే దానికి కూడా మేమేమీ వెనుకాడడం లేదు అధ్యక్షా. స్వయంగా కూడా వెళ్ళి పరిశీలించడం జరిగింది. కాకపోతే గౌరవ సభ్యులు అడిగారు మరి జిల్లాలలో, జిల్లా స్థాయిలలో, ఏదైనా పెట్టడానికి వీలవుతుందా మరి వీటిని తనిఖీ చేయడానికి అని అన్నింటిని పరిశీలించి, నిజంగానే ఇవన్నీ బాగా జరగాలంటే ఒక కమిటీని వేసి దానిని కూడా చూస్తాము అధ్యక్షా. అదే విధంగా శ్రీకాకుళం, ఆదిలాబాదుల్లో ప్రభుత్వ కాలేజీలు మొదలు పెట్టడం జరిగింది అధ్యక్షా. నియమిత కాలం ఇంకా నిర్ధారించలేదు కాబట్టి ఇప్పుడు నిర్ణయించబడుతుంది అధ్యక్షా.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వాలు మారినా కూడా మంత్రిగారి నుంచి ఆ సమాధానం రాకూడదు అధ్యక్షా. అడ్మినిస్ట్రేషన్ కంటిన్యూ అవుతుంది కాబట్టి ఆ రకమైన రాజకీయ సంబంధం పెట్టకూడదు అధ్యక్షా.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, రెండు విషయాల మీద మంత్రిగారు ఏమైనా హామీ ఇవ్వగలరా?
ఒకటి – ఎం.ఎస్.సి. నర్సింగ్ 173 కాలేజీలు ఉండి, 70 మంది క్వాలిఫైడ్ టీచర్లు గవర్నమెంట్ కాలేజీల్లోనే ఉన్నారు. 168 ప్రైవేటు నర్సింగ్ హోముల్లోనూ, ఒక్క ఎం.ఎస్.సి. నర్సింగ్ క్వాలిఫైడ్ లెక్చరర్ కూడా లేరు. అది వాస్తవం. అది చాలా సీరియస్ విషయం. 6,200 మంది నర్సింగ్ విద్యార్థినులు ఉండి, క్వాలిఫైడ్ లెక్చరర్స్ లేకుండా ఆ స్కూళ్ళు నడుస్తూ ఉంటే, దీర్ఘకాలం నుంచీ నడుస్తున్నాయని మంత్రిగారు చెప్పారు. ఆరోగ్యానికి సంబంధించిన విషయం. మంత్రిగారు ఏమైనా దానిమీద ఒక నిర్దిష్ట కాలంలోపున సభకి నివేదిక ఇస్తారని, ఏదైనా ఎస్యూరెన్స్ ఇస్తారా అని అడుగుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి : ఇదివరకే పరిశీలిస్తామని చెప్పాము. ఎం.ఎస్.సి. కోర్సులను కాలేజీల్లో క్రొత్తగా ప్రవేశపెట్టేవారికి ఇదివరకే అనుమతించాము అధ్యక్షా.

## చైన్ స్నాచింగ్ కేసులు

ప్రశ్న .నెం. 24 (1973)

శ్రీ పోచిం రెడ్డి సుబ్బా రెడ్డి.

గౌరవనీయులైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

అ) పెద్ద పెద్ద పట్టణాలు, నగరాలలో చెయిన్ స్నాచింగ్ కేసులు విపరీతంగా పెరిగిపోయిన విషయం వాస్తవమేనా?

ఆ) 2004 – 2008 మధ్యకాలంలో ఎన్ని కేసులు రిజిస్టరయ్యాయి, ఎన్ని కేసులలో దర్యాప్తు నిర్వహించి, దొంగిలించిన ఆస్తిని రాబట్టడం జరిగింది?

ఇ) అయితే, అట్టి కేసులను నివారించేందుకోసం తీసుకొంటున్న చర్యలేమిటి ?

ఈ) కొన్ని కేసులలో పంజాగుట్ట సబ్–ఇన్‌స్పెక్టరు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన విషయం వాస్తవమేనా?

ఉ) అయితే, రాష్ట్రంలో అట్టి నిర్లక్ష్యాన్ని నివారించేందుకు తీసుకొంటున్న చర్యలేమిటి?

హోం శాఖ మంత్రి (శ్రీ కె. జానా రెడ్డి.) :

అ) అవునండీ. అటువంటి కేసులు కొన్ని పట్టణాలలో పెరిగిన విషయం వాస్తవమే.

ఆ) 2004 – 2008 మధ్యకాలంలో (2008, అక్టోబరు వరకు) 9474 కేసులు రిజిస్టరయ్యాయి. 4663 కేసులలో దర్యాప్తు నిర్వహించి, దొంగిలించిన ఆస్తిని రాబట్టడం జరిగింది.

ఇ) చెయిన్ స్నాచింగ్ సంఘటనలను నివారించేందుకోసం తీసుకొన్న చర్యలు ఈ విధంగా ఉన్నాయి :

1. మోడస్ అపరాండీ నేరస్థుల (చెయిన్ స్నాచింగ్ నేరస్థుల) కదలికలపై నిఘా పెట్టేందుకు క్రైమ్ పార్టీలను ఏర్పాటు చేయడమయింది.
2. రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లలో, సినిమా హాళ్ళు, తదితర రద్దీ ప్రదేశాలలో ముమ్మర పెట్రోలింగ్‌ను నిర్వహించడమవుతున్నది.
3. మాజీ నేరస్థులు, అనుమానితుల కదలికలపై భౌతిక నిఘా, పహారాలను పెట్టడమవుతున్నది.
4. చెయిన్ స్నాచింగ్ నేరస్థుల ఫోటోలను పోలీసు స్టేషన్లు, సబ్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లలో ప్రదర్శించడమవుతున్నది.
5. హైదరాబాదు నగరంలో చెయిన్ స్నాచింగ్ నేరస్థుల కదలికలు, కార్యకలాపాలను తనిఖీ చేసుకోవడానికి ఉపయోగించేందుకోసం, " మీ నేరస్థుల జాబితాను తెలుసుకోండి " అనే వాటిని ముద్రించి, వాటిని స్టేషన్ హౌస్ అధికారులు, క్రైమ్ పార్టీలు, రక్షక్‌లు, బ్లూకోల్ట్‌లు అందరికీ పంపిణీ చేయడమవుతున్నది.
6. చెయిన్ స్నాచర్ల కదలికలపై నిఘా పెట్టేందుకు డే బీట్స్, లర్నింగ్ బీట్స్‌ను నిర్వహించడమవుతున్నది.
7. చెయిన్ స్నాచింగ్ నేరస్థులకు హిస్టరీ షీట్లను తెరవడమవుతున్నది.
8. నైట్ బీట్స్ సందర్భంగా బీట్ ప్రదేశంలోని హిస్టరీ షీటు, చెడు ప్రవర్తన గల వ్యక్తుల నివాసాలను తనిఖీ చేయవలసిందని కానిస్టేబుళ్ళను ఆదేశించడమయింది.

9. ఎక్కువ మంది ప్రజలు గుమిగూడే, నేరాల బెడదగల మార్కెట్లు, బజార్లలో నిశిత పహారాను ఉంచడమవుతున్నది.
10. చెయిన్ స్నాచింగ్ సంఘనలను అరికట్టేందుకు చౌల్ట్రీలు, లాడ్జీలు, వినోద స్థలాలు, పూజా స్థలాలు, పండగలు, ప్రదర్శనశాలలు, మ్యూజియంలు, పార్కులు మొదలైన వాటి వద్ద స్పెషల్ బీట్స్‌ను నిర్వహించడమవుతున్నది.

ఉ. 10.40

ఈ మధ్య కాలంలో ఒక వెబ్‌సైటును కూడా ఏర్పాటు చేసి, చైన్ శ్నాచింగ్ జరిగే ప్రదేశాలు చెప్పి, ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలో, ఏ విధంగా సమాచారం అందివ్వాలో ప్రజలకు తెలియజేసే విధంగా ఏర్పాటు చేశాము.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, మొదటి ప్రశ్నకు జవాబులో కొన్ని పట్టణాలలో పెరిగిన విషయం వాస్త వమే అన్నారు. ఏఏ పట్టణాలలో పెరిగాయో చెప్పాలని కోరుతున్నాను.

రెండవ ప్రశ్నకు జవాబులో 9474 కేసులకు 4663 కేసులను దర్యాప్తు చేశామన్నారు. అంటే 50 శాతం మాత్రమే చేశారన్నమాట.

మూడవది, ఆగస్టు 15 రాత్రి 8 గంటలపుడు గచ్చిబౌలి ఏరియాలో నివాసిత ప్రాంతంలో చైన్ శ్నాచింగ్ జరి గింది. మేము పోలీస్ కంప్లయింట్ చేశాము. పోగొట్టుకున్నవారు మా బంధువుల అమ్మాయే.

అలాగే 'డి' ప్రశ్నకు లేదండీ అని జవాబు చెప్పారాయన. అయితే ప్రింట్‌మీడియాలో ఆయన ఇటువంటి కేసుల్లో చాలా నిర్దాక్షిణ్యంగా, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని వచ్చింది. దాని మీద ప్రభుత్వం ఏదైనా దర్యాప్తు చేసిందా అని అడుగుతున్నాను.

వారు చౌల్ట్రీలు, లాడ్జీలు, వినోద స్థలాలు, పూజా స్థలాలు, పండగలు, ప్రదర్శన శాలలు, మ్యూజియంలు, పార్కులు మొదలైనవి అన్నారు. హాస్పిటల్సుకు లేడీస్ పోయేటప్పుడు కూడా ఇటువంటివి జరుగుతున్నాయి. హాస్పిటల్సుకు వెళ్లే దారిలో కూడా ఇటువంటి వాటిని నివారించడానికి చర్యలు ఏవైనా చేపడుతున్నారా?

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, దొంగలు ప్రతి ప్రాంతంలో ఉంటారు, కొట్టేస్తారని మంత్రి గారు చెప్పారు. పోలీసులు రద్దీ ప్రాంతంలో ఉంటారు. వారి చేతుల్లో బందూకు ఉండదు, పిస్టల్ ఉండదు, కట్టె ఉంటుంది. మరి ఆ కట్టెతో కరడు కట్టిన దొంగల్ని ఏం చెయ్యగలడు? వాళ్లు బస్సుల్లో, మార్కెట్లలో లేడీస్ దగ్గర చైన్‌లు కొట్టేస్తున్నారు. డబ్బులు కొట్టేస్తున్నారు. పోలీసులకు లేటెస్ట్ ఆయుధాలు ఇస్తే ఇటువంటివి కంట్రోల్ కావడానికి అవకాశం ఉంటుంది. కట్టెతో పోలీసులు కంట్రోల్ చేయలేరని మీ దృష్టికి తెస్తున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, వీరికి చైన్ శ్నాచింగ్ దొంగలు అని మంచి పేరు పెట్టారు. పేరు బాగుంది. అసలు పెద్ద దొంగలు వీళ్లు. చైన్లు దొరకకపోతే, ఇళ్లల్లో చొరబడి పెద్ద పెద్ద దొంగతనాలు చేసి, పెద్ద ఎత్తున బంగారాలు దోచుకున్న సంఘటన లున్నాయి. నాకున్న అభిప్రాయం ప్రకారం, ఈ దొంగతనాలు జరిగేక, దరఖాస్తు పెట్టుకున్ననాడు తప్ప, తర్వాత పోలీసు స్టేషనులో ఏం జరుగుతుంది, ఏమిటి అని వాళ్ల ఆదుర్దాని అరికట్టడానికి

పోలీసు యంత్రాంగం ఏమైనా చర్యలు తీసుకుంటున్నదా? ఉదాహరణకి, తేది 3-4-08 తేదీన 8 నెలల క్రితం పట్ట పగలు ఒక ఇంట్లో 60 తులాల బంగారం చోరీ అయింది. 8 నెలలయింది. సరూర్‌నగర్ పోలీస్ స్టేషను పరిధి. ఎఫ్ఐఆర్ నెం.239-2008. ఎన్నిసార్లు పోలీసు స్టేషనుకు పోయినా తగిన సమాచారం లేదు. సమాధానం ఇవ్వడం లేదు. నాకున్న అభిప్రాయం ఏమిటంటే, దొంగతనం చేసిన వాడు బాగానే వున్నాడు, కాని సొమ్ములు పోయిన వాడు మాత్రం ఏడ్చుకుంటున్నాడు. అటువంటి వాడిని నెలకో, రెండు నెలలకో ఒకసారి పిలిచి, ఇదిగో మీరిచ్చిన కేసు మీద ఈ చర్యలు తీసుకున్నాం, మీకు ఎవరి మీదనైనా అనుమానం ఉందా? అని అడిగితే, ఆ విధంగా ఉభయపక్షాలకు కొంత చర్చ జరిగితే కొంత ఆత్మవిశ్వాసం కలగడానికి అవకాశం ఉంటుంది. ఆ విధంగా చర్యలు తీసుకుంటూ, వారికి ఆత్మ విశ్వాసం కలగజేయడానికి పోలీసు యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తారా? ఆ ఆలోచన ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ టి. శ్రీనివాసులు : అధ్యక్షా, ఈ చైన్ శ్నాచింగ్ గురించి చెప్పాలంటే, నాదొక సలహా

Normally it is being snatched from the ladies. We have to educate the ladies in Mahila groups as far as possible. Most of the time this chain stanching is taking place by the motorcycle owned people. ఈ చైన్ శ్నాచింగ్ గురించి చెప్పాలంటే, normally it is being done by youngsters, between the age group of 20 to 25. సీతారాములు గారు చెప్పిన హౌస్ బ్రేకింగ్ గురించి మాట్లాడటం లేదు. We should discourage the ladies from wearing jewellery whenever they go to functions and festivals. These are the preventive measures which we can take. Preventive measures are very important, it is some thing like small pin in an ocean being detected. Preventive measures have to be taken at places where there is lot of gathering and at lonely places.

MR.CHAIRMAN: Hon'ble Minister for Home.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఈ విషయంపై వారికున్న అభిప్రాయాలను తెలియజేశారు. ఈ చైన్‌శ్నాచింగ్ విషయంలో వారు ఒక విషయాన్ని గమనించాలి. ఎక్కడైనా రద్దీలో, ఏ ఎగ్జిబిషనో జరుగుతున్నపుడు ఏ 20 వేలో 50 వేలో జనం మూగి ఉన్న చోట ఎవరో ఇద్దరు ముగ్గురు ఆ మందిలో చొరబడి చైన్‌శ్నాచింగ్ చేస్తే, దానిని పోలీసులకు రిపోర్టు ఇచ్చిన తర్వాత పోలీసులు దానిని పట్టుకోలేదు అన్నారు. మీరు చాలా డీప్‌గా దీని మీద ఆలోచించాల్సిన అవసరం ఉంది. నేను విశ్లేషణాత్మకంగా సభలో వివరించలేను గానీ, ఆ దొంగతనం జరిగేక అక్కడ ఎన్ని వేల మందిని విచారించాలి, ఎక్కడెక్కడ విచారించాలి, ఏ విధంగా పోవాలి అనే దానిలో ఎంత ఇబ్బంది ఉంటుందనేది గమనించాలని కోరుతున్నాను.

ఏది ఏమయినా ఒకటి అర్థం చేసుకోవాలి. 9474 కేసులు రిజిస్టర్ అయితే వాటిలో 4663 కేసులు పట్టుకున్నారు. 50 శాతం కేసులను పరిష్కరించి, బాధితులకు ఆ సొమ్మును అప్పజెప్పిన విషయంలో ప్రభుత్వం ప్రశంసలు పొందవలసిన అవసరం ఉంది.

అయినా ఇది చాలా చిన్న విషయం. రాష్ట్రం మొత్తం మీద ఈ చైన్ శ్నాచింగ్ విషయంలో పోయింది కోటి న్నరా రెండు కోట్ల రూపాయల ప్రాపర్టీ. దీని కొరకు పోలీసులు ఎటువంటి ప్రయత్నాలు చేస్తున్నారో దయచేసి ఆలో చించండి.

ఉ. 10.50

ఇది ఒక భాగం. నివారణ చర్యలు తీసుకొంటాము. ఇంకా నివారణ చర్యల గురించి సభ్యుల నుండి సూచనలు రాలేదు. నివారణ చర్యల గురించి రెండు మూడు సజషన్స్ మాజీ డీజీ గారు ఇచ్చారు. వారి సజషన్స్‌ని వ్రాత పూర్వకంగా నాకు పంపిస్తే వెంటనే వాటిని ఇన్‌క్లూడ్ చేసి చర్యలు తీసుకోడానికి ఏర్పాటు చేస్తాము. 60 తులాల బంగారం దొంగతనం విషయం సీతారాములు గారు నా దృష్టికి రెండు పర్యాయాలు తెచ్చారు. దీన్ని మేము సాల్వ్ చేసి, అన్ని విషయాలు పరిశీలిస్తాము. సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ, ఆగస్ట్ మాసంలో జరిగిన దొంగతనం విషయం తెలుసా అన్నారు. ఆగస్టులో కాదు, గంట గంటకు ఏదో పోతుంది. అన్ని విషయాలు నాకు ఎట్లా తెలుస్తాయని వారు అనుకొంటున్నారు. యూనిట్ ఆఫీసర్స్ ఉంటారు. పర్టిక్యులర్ కేస్ విషయాన్ని నా దృష్టికి తెస్తేనే నాకు తెలుస్తుంది. ప్రత్యేక శ్రద్ధ పెట్టడానికి అవకాశం ఉంటుంది. పంజాగుట్ట ఎస్.ఐ. విషయంలో చర్యలు తీసుకొన్నారా అని అడిగారు. దానికి లేదండి అని సమాధానం చెప్పాను. స్నాచింగ్ విషయంలో అలక్ష్యం వహించిన అతనిపై కంప్లైంట్స్ రాలేదు, అందులో సస్పెండ్ కాలేదు, కానీ పిక్‌పాకెటింగ్ కేసు విషయంలో మిస్‌కాండక్ట్‌గా వ్యవహరించినందుకు ఆయనను సస్పెండ్ చేశాము. అంటే ఏదో ఒక రోజు తప్పు చేసిన వారిపైన ఇలా జరుగుతుందనే దానికి ఇది సంకేతమని తెలియజేస్తున్నాను. ఏ ఏ పట్టణాల్లో ఎంతెంత సొమ్ము పోయిందన్న వివరాలు కావాలంటే నేను తెలియజేస్తాను. చెప్పాలంటే చాలా సమాచారం ఉంది.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : సీతారాములు గారు ఆయన సమాచారాన్ని మీకు అందిస్తారు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఒక కేసుని రిజిస్టర్ చేసుకొన్న తరువాత, అడ్రస్ తదితర వివరాలు పోలీసు స్టేష న్‌లో ఉంటాయి. దొంగలను పట్టుకొన్న తరువాత, బాధితులకు వారి అడ్రస్ ప్రకారం కబురు పంపించి సొమ్ము అప్ప గించే విషయం అమల్లో ఉంది. మధ్య మధ్యలో బాధితులను పిలిచి వివరాలు చెప్పాలంటే కష్టమౌతుంది. బాధి తులు పోలీస్ స్టేషన్‌కి వారి కేసు విషయమై వస్తే, కేసు పురోగతి విషయాలను వారికి చెప్పడం జరుగుతుంది. కానీ బాధితులు ఎక్కడున్నారో వెతుక్కుని వచ్చి చెప్పడమంటే కష్టమౌతుందని తెలియజేస్తున్నాను.

<u>పులిచింతల ప్రాజెక్టు క్రింద నిర్వాసితులైన వారికై సహాయ పునరావాస చర్యలు</u>

ప్రశ్న నెం. 25 (1943)

శ్రీ తేలుకుట్ల గోపాల వెంకట కృష్ణా రెడ్డి, డా. రాయపాటి శ్రీనివాస్.

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలి యజేస్తారా :

అ) పులిచింతల ప్రాజెక్టు కుడి, ఎడమ ప్రక్కల పూర్తిగా, పాక్షికంగా ముంపుకు గురయ్యే గ్రామాల సంఖ్య ఎంత:

అ) ముంపుకు గురవ్వడమే కాకుండా ఏదేని ఇతర కారణంపై రైతులకు చేరనట్టివిగా ఏవేని భూములను గుర్తించడం జరిగిందా: అయితే, ఆ భూముల వివరాలేమిటి :

ఇ) నిర్వాశిత కుటుంబాల కోసం చేపడుతున్న సహాయ, పునరావాస చర్యల వివరాలు ఏమిటి ?

**<u>భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ పొన్నాల లక్ష్మయ్య)</u>**

అ) పులిచింతల ప్రాజెక్టు (గుంటూరు జిల్లా) కుడివైపున (14) గ్రామాలు పూర్తిగానూ, ఒక గ్రామం పాక్షికంగానూ ముంపుకు గురయ్యాయి.

పులిచింతల ప్రాజెక్టు (నల్గొండ జిల్లా) ఎడమవైపున (13) గ్రామాలు పూర్తిగానూ, ఒక గ్రామం పాక్షికంగానూ, ముంపుకు గురయ్యాయి.

ఆ ) పులిచింతల ప్రాజెక్టు (గుంటూరు జిల్లా) కుడివైపుకు సంబంధించి, ఎవరిగ్రామాలైతే పూర్తిగా లేదా పాక్షికంగా ముంపుకు గురవుతున్నాయో అట్టి గ్రామాలలోని ప్రాజెక్టు నిర్వాశిత కుటుంబాలు సేద్యం చేసుకోవడానికి సేకరణ క్రింద వున్న భూములతోపాటుగా ఈ క్రింద పేర్కొన్న గ్రామాలలోని వ్యవసాయ భూములు లభ్యంగా లేవు.

| వరుస సంఖ్య | గ్రామం పేరు | విస్తీర్ణం (ఎకరాలలో) |
|---|---|---|
| 1. | ఎమ్మాజి గూడెం, బెల్లంకొండ మండలం | 254.69 |
| 2. | గోవిందపురం, తాడుట్ల శివారు, మాచవరం | 460.41 |
| 3. | రేగులగడ్డ, మాచవరం మండలం | 273.48 |
| 4. | కామేపల్లి, బోదనం శివారు, బెల్లంకొండ మండలం | 215.32 |
| 5. | వేమవరం, మాచవరం మండలం | 399.69 |
| 6. | వెల్లంపల్లి, తాడుట్ల శివారు, మాచవరం మండలం | 9.30 |
| 7. | ఎలియంపేట, దాచేపల్లి మండలం | 46.73 |
| 8. | గోపాలపురం, బోదనం శివారు, బెల్లంకొండ మండలం | 607.20 |

పులిచింతల ప్రాజెక్టు (నల్గొండ జిల్లా) ఎడమ ప్రక్క విషయంలో, ఏదేని కారణంగా రైతులకుచేరనట్టివిగా ఎటువంటి భూములు గుర్తించడం జరుగలేదు.

ఇ) గుంటూరు జిల్లాలోని 5,572 నిర్వాశిత కుటుంబాలకు రీసెటిల్మెంట్, పునరావాసం కల్పించే విషయంలో 12 ఆర్ అండ్ ఆర్ కేంద్రాలు అవసరం ఉన్నాయి. వీటికి గాను, 8 కేంద్రాలకోసం ఇప్పటికే భూమిని సేకరించడమయింది.

నల్గొండ జిల్లాలోని 5,572 నిర్వాశిత కుటుంబాలకు రీసెటిల్మెంటు, పునరావాసం కల్పించడానికి సంబంధించి, 12 ఆర్ అండ్ ఆర్ కేంద్రాల అవసరం ఉన్నది. వీటిలో ఏడు కేంద్రాల కోసం ఇప్పటికే భూమిని సేకరించడమయింది. మిగిలిన ఐదు కేంద్రాలకు సంబంధించి భూసేకరణ పని పురోగతిలో ఉన్నది.

ముంపుకు గురైన 27 గ్రామాల విషయంలో, సామాజిక ఆర్థిక సర్వే పూర్తిఅయింది. రీసెటిల్మెంటు, పునరావాస పంపిణీకి సంబంధించి, అర్హులైన ప్రాజెక్టు నిర్వాశిత కుటుంబాలు/ప్రాజెక్టు బాధిత కుటుంబాల వారం దరికీ 8.4.2005 తేదీగల సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృధి (పిడబ్ల్యు, ఎల్ఏ 4-ఆర్ అండ్ ఆర్) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం.68 ప్రకారంగా చర్యలు చేపట్టడమవుతుంది.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, సంతోషం. పులిచింతల ప్రాజెక్టు ముంపుకు గురైన గ్రామాలు అక్విజిషన్ క్రింద వచ్చినవి కాకుండా, ఏ భూములైతే అందుబాటులోకి లేకుండా ఉన్నాయో వాటికి సంబంధించిన మొత్తం వివరాలను మంత్రి గారు ఇచ్చి, వాటి గురించి తగిన చర్యలు తీసుకొన్నందుకు అభినందిస్తున్నాను. ఇది కాకుండా, ప్రభుత్వ భూముల్లో రేగుల గడ్డ గ్రామంలో 115 ఎకరాలు, గోవిందపురంలో 100 ఎకరాలు, ఎల్లంపల్లి గ్రామంలో వంద ఎకరాలు, ప్రభుత్వ భూముల్లో రైతులు ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకొంటూ ఉన్నారు కాబట్టి వాటిని కూడా దీంట్లో పరిష్కరిస్తే, పునరావాసం పూర్తి కావడానికి సుగుమమౌతుందని మంత్రి గార్కి తెలియజేస్తున్నాను. అలాగే, ముంపుకు గురికాకుండా చుట్టుప్రక్కల ప్రాంతాలలో నీరు వచ్చి, గడ్డపై వేమవరం అనే గ్రామంలో దాదాపు 350 ఎకరాలు ఉందని తెలిసింది. దానిని కూడా పరిగణలోకి తీసుకోవాలని కోరుతున్నాను.

రెండవ ప్రశ్నకు సమాధానంగా, నిర్వాశితుల పునరావాసం గురించి 12 కేంద్రాలు గుంటూరు జిల్లాలో, 12 కేంద్రాలు నల్గొండ జిల్లాలో ఏర్పాటు చేస్తున్నామని మంత్రి గారు చెప్పారు. కానీ వీటిలొ 8 సెంటర్స్‌లో భూమిని అక్వైర్ చేశామని చెపుతున్నారు. ఆ భూమి అక్వైర్ చేసిన విషయంలో, ముంపు గ్రామాలైన, నాకు తెలిసి రెండు గ్రామాలకు సంబంధించిన కొంత మంది అక్కడికి వెళ్లడానికి సుముఖంగా లేరు. కాబట్టి, నాలుగు చోట్ల ల్యాండ్ అక్విజేషన్ కావాలి. కాబట్టి, అక్కడే వారికి కూడా పునరావాసం ఏర్పాటు చేసినట్లైతే, మనం పూర్తి అవకాశం వారికి ఇచ్చిన వారవౌతామని మీ ద్వారా మంత్రిగారికి తెలియజేస్తున్నాను.

ఉ. 11.00

ఈ సమస్యకు ఒక టైం బౌండు ప్రోగ్రాం పెట్టి, ఏవైతే ఇసుక రీచెస్ వున్నాయో, వాటి కింద నష్టపోయిన వారికి తగినటువంటి నష్టపరిహారం ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ మహమ్మద్ జానీ : అధ్యక్షా, మాచవరం మండలం, వేమవరం గ్రామంలో ఈ నష్ట పోయిన భూములకుగాను రైతులకు నష్ట పరిహారం ఇవ్వలేదు. ఈ విషయమై నేను జిల్లా కలెక్టరు గారికి ఇంతమంది రైతులు భూములను నష్ట పోయారని, వారి పేర్లతో సహా ఒక లెటర్‌ను కూడా రాయడం జరిగింది. అందులో వారికి నష్ట పరిహారం ఇవ్వవలసిందిగా కూడా నేను కోరాను. అయినా, ఇంతవరకూ వారి నుండి ఎటువంటి సమాధానం రాలేదు. కాబట్టి, నేను మంత్రి గారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే వెంటనే ఈ గ్రామంలో భూములు నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వవలసిందిగా డిమాండు చేస్తున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు కృష్ణా రెడ్డి గారు మూడు అంశాలను లేవనెత్తారు. ఒకటి ఆక్రమణలో వున్న భూములు, ఇప్పటికే అసైన్ చేయకుండా వున్న భూములలో వున్న వారికి వెంటనే నష్ట పరిహారం చెల్లించాలని. వారికి చాలా రోజుల నుంచి నష్టపరిహారం చెల్లించలేదనే విషయాన్ని వారు ప్రస్తావించారు. ఈ విషయంలో ప్రభుత్వం రైతులపై సానుభూతితోనే వుంది. గతంలో కూడా కొన్ని ప్రాంతాలలో ఇటువంటి సమస్య వచ్చినప్పుడు వెంటనే తగు చర్యలు మేం తీసుకున్నాము. ముంపుకు గురైన ప్రాంతాలలో వున్న వారికి, ఇనాక్సిసబుల్ ప్రాంతాలలో వున్న వాటికి కూడా నష్ట పరిహారం ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది అనేది మొదటి దానికి సమాధానం.

అలాగే, ఇనాక్సెసబుల్, అన్ రీచబుల్ ల్యాండ్సును గుర్తించి దాదాపు 2,256 ఎకరాలకు గాను నష్టపరిహారం ఇచ్చే విధంగా ప్రాథమికంగా నిర్దేశించడం జరిగింది. దానిపై విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో పాలసీ మేటర్‌గా తీసుకో వలసిన అంశం కాబట్టి , ఒక కమిటీని అపాయింట్ చేసి రిపోర్టును తెప్పించుకుని దీనిని కూడా సానుభూతిగా ఒక నెలలోగా పరిష్కరిస్తామనే మాట మనవి చేస్తున్నాను.

అలాగే ఆర్.ఆర్. సెంటర్సులో ఒక రెండు విలేజ్‌లు ఇప్పుడు నిర్దేశింపబడిన పునరావాస కేంద్రాలకు జనాలు పోవడానికి ఇష్టపడటం లేదనే ప్రస్తావన వచ్చింది. అయితే, వారి ఇష్టానుసారమే మిగతా 4 పునరావాస కేంద్రాలలో ఎక్కడైనా వారికి ఇష్టం వచ్చిన చోట్ల వుండే రీతిగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

ఇక గౌరవ డెప్యూటీ ఛైర్మన్ గారు ఈ మాచవరం మండలం, వేమవరం గ్రామంలో కలెక్టరు గారికి రిప్రజెంటేషన్ యిచ్చినట్లుగా, అక్కడ వారికి నష్ట పరిహారం ఇంకా అందనట్లుగా చెబుతున్నారు. ఈ విషయం నా దృష్టికి వచ్చింది. ఒక నెల రోజులలోగా పూర్తి వివరాలతో కూడిన సమాధానం వారికి పంపుతాననీ, నష్ట పరిహారం రావలసిన వారికి వచ్చే విధంగా చేస్తామని తెలియజేస్తున్నాను. ఇందాక సభ్యులు మాట్లాడుతూ రావలసిన వారికి నష్టపరిహారం రాకుండా, బోగస్ పట్టేదారు పాస్ పుస్తకాలు వున్న వారికి ఇస్తున్నట్లుగా ప్రస్తావించారు. ఆ విషయమై కూడా విచారణ జరిపించి అర్హులైన రైతులకే నష్టపరిహారం అందజేసే విధంగా చర్యలు తీసుకుంటాము.

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి : అధ్యక్షా, నిర్వాసితులైన కుటుంబాలకు తీసుకునేటువంటి రిలీఫ్ అండ్ రిహెబిలిటేషన్ మెజర్సులో ప్రభుత్వం కొంతవరకూ వున్నటువంటి నిర్ణీతమైనటువంటి, ఆల్‌రెడీ నిర్ణయించిన వాటికి తోడుగా , అదనంగా కొన్ని సహాయ సహకార చర్యలు తీసుకునేట్లయితే, వారు సుఖ సంతోషాలతో వుండటానికి అవకాశం వుంటుంది. ఎందుకంటే వారు నిర్వాసితులై కొత్త ప్రాంతాలకు అంటే ఒక ఊరి నుంచి మరొక ఊరికి వస్తున్నారు కాబట్టి, వాటిలో కొన్ని సడలింపులు చేయవలసిందిగా మీ ద్వారా మినిస్టరు గారిని కోరుతున్నాను.

శ్రీ యలమంచలి వెంకట బాబు రాజేంద్ర ప్రసాద్ : మంత్రి గారిని కోరేది పులిచింతల ప్రాజెక్టుకు గాను ఇప్పటి వరకు ఎంత ఖర్చు పెట్టారు? ఎంత శాతం పనులు పూర్తి అయ్యాయి. తర్వాత ఫస్ట్ ఫేజ్‌లో రెండున్నర సంవత్సరాలలో పూర్తి చేస్తామని పెట్టారు. ఎందువల్ల ఆలస్యం అవుతోంది. అలా ఆలస్యం అవడానికి కారణమైన కాంట్రాక్టరు మీద చర్యలు తీసుకుంటామని ఇదివరకు ప్రభుత్వం ప్రకటించింది. ఆ చర్యలు ఏమన్నా తీసుకున్నారా లేదా దయచేసి మంత్రి గారు తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పొన్నాల లక్ష్మయ్య : అధ్యక్షా, గౌరవ సభ్యులు కృష్ణా రెడ్డి గారు రిలీఫ్ అండ్ రీహెబిలిటేషన్‌లో ఇంకా అదనంగా సహాయ సహకారాలు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటే త్వరగా పూర్తి చేయవచ్చనే సూచన చేశారు. ఇప్పటికే దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువగా అంటే, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పునరావాస పథకం కంటే మెరుగుగా వుండే విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం పునరావాస పథకాన్ని రూపొందించింది. మీరు కూడా చూశారు ఇనాక్సెసబుల్ అండ్ అన్ రీచబుల్ ప్రాంతాలలో కూడా కావాలన్న దానిపై సానుభూతితో, మానవతా దృక్పథంతో నిర్వాసితులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం ఏ మాత్రం అశ్రద్ధ చేయకూడదనే ఉద్దేశ్యంతోనే, ఈ అన్‌రీచబుల్ అండ్ యాక్సెసబుల్ ల్యాండ్స్‌తోబాటు , త్వరితగతిని నీటిని ఇంపౌండు చేసేకంటే ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నాము. వారందరి ఆందోళన ఏమంటే ఇప్పుడు వారు వున్న ప్రాంతాలను వదలి కొత్త ప్రదేశాలకు వెడుతున్నారు కాబట్టి అక్కడ మెరుగైన సౌకర్యాలు కావాలంటున్నారు. వారు అడిగిన దానికి మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. ఆ దిశలోనే ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది.

అక్కడక్కడ ఎక్కడైనా ప్రత్యేకమైన సమస్యలు వుంటే పరిష్కరించే దిశలో కమిటీలను వేసి చూస్తున్నాము. అందువల్ల ఎలాంటి సమస్యలూ ఉత్పన్నం కాకుండా , ఆలస్యం కాకుండా వుండే విధంగా రాష్ట్ర స్థాయిలో జాయింటు కలెక్టర్ల యొక్క సమావేశాలను ఏర్పాటు చేశాము. మంత్రి స్థాయిలో ఆయా ప్రాంతాల ప్రాజెక్టుల వద్ద రోజుల కొలదీ ఈ విషయాలు పరిష్కరించే దిశలో సమీక్షలు కూడా అక్కడికక్కడ నిర్వహిస్తున్నాం. ప్రత్యేకమైన ఎలాంటి ఇబ్బందులు వున్నాగానీ ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా వుంది.

ఇక రెండవ విషయం గౌరవ సభ్యులు రాజేంద్ర ప్రసాద్ గారు ఇప్పటి వరకూ ఈ ప్రాజెక్టుపై ఎంత ఎక్స్‌పెండిచర్ అయిందని అడిగారు. ఇప్పటి వరకూ రూ. 529 కోట్ల 15 లక్షలు ఖర్చు అయింది. దీనిలో రూ. 268 కోట్ల బ్యారేజ్‌కి గాను రూ. 127 కోట్లు ఇప్పటి వరకూ ఖర్చయింది. భూ సేకరణకు రూ. 248 కోట్లు, అటవీ శాఖ భూమికి ప్రత్యామ్నాయంగా డబ్బు చెల్లించే విషయంలో రూ. 109.2 కోట్లు , పునరావాస కేంద్రాలకు గాను, దానికి సంబంధించిన విషయాలపై రూ. 44.78 కోట్లు అంటే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 127 కోట్లు ఖర్చయితే రూ. 400 కోట్లు నిర్వాసితులకు గాని, నష్ట పరిహారానికి గాని, భూసేకరణకు గాని జరిగింది. ఇంత పెద్ద ఎత్తున ఖర్చు పెట్టడం అన్నది నిర్వాసితుల పట్ల ప్రభుత్వానికి వున్న మానవతా దృక్పథమేనని గుర్తించాల్సిందిగా కోరుతున్నాను. ఇక ఈ ప్రాజెక్టును రెండున్నర సంవత్సరాలలో పూర్తి చేయాలన్న విషయం గురించి ప్రస్తావిస్తూ, ఆలస్యం అవుతోందని కూడా సభ్యులు తెలిపారు. ఇది ఆలస్యం అయిన మాట వాస్తవమే. దీనికి డిజైన్ విషయంలో వచ్చిన ఇబ్బందులను, తర్వాత భూసేకరణలో వచ్చిన ఇబ్బందులను దృష్టిలో వుంచుకుని ఈ ఎక్స్‌టెన్షన్ ఇవ్వడం జరిగింది. బహుశా ఈ వర్కింగ్ సీజన్ నాటికి కొంత నీరును నింపే విధంగా పులిచింతల ప్రాజెక్టు కార్యక్రమాలు జరుగుతున్నాయి.

Qn Nos: 26 (1984)
27 (2071)
28 (2151)
29 (2011)

MR. CHAIRMAN : 1) Question No. 26 (1984) was postponed at the request of he Member.

2) Question No. 27 (2071) was postponed at the request of the Member.

3) Question No. 28 (2151) was postponed at the request of the Member.

4) Question No. 29 (2011) was deemed to have been answered.

## INDIRA SAGAR PROJECT

Q.No. 29 (2011) Sri Ponguleti Sudhakar Reddy.

Will the Minister for Major and Medium Irrigation be pleased to state:

a) Whether it is a fact that the contractor of Indira Sagar Project at Dammapet (M), Arlapenta (V), Khammam District has changed the pipeline into Feeder Channel;

b) the details of actual agreement entered into and the reasons for violating the agreement;

c) whether it is also a fact that due to this change the contractor has amassed crores of rupees; and

d) If so, the action taken in this regard?

**MINISTER FOR MAJOR AND MEDIUM IRRIGATION (SRI PONNALA LAXMAIAH).**

a) No Sir.

b) As per the Basic Project Parameters and Design Data/Design Parameters of Agreement No. 09/2007-08, dt. 6.7.2007 for Package No.31, the contractor has to construct an approach channel from Bandarugudem tank to Pump House. 3 with starting Canal Bed Level of + 174.000 M and pressure main from Pump House.3 to Cistern at Arlapenta (V), Dammapeta (M) to facilitate delivery of 46.60 cumecs of water at a level of + 274.500 M.

As there are no changes in Basic Project Parameters, there is no violation of agreement conditions.

c) No Sir.

d) Does not arise.

## WITHDRAWAL OF COASTAL CORRIDOR PROPOSAL

Qn. No. 30 (2092).

MR. CHAIRMAN: Question No.30 (2092) is anyhow going to be taken up under 311.

I have an announcement to make.

ప్రకటన

శాసనపరిషత్తు ప్రాంగణంలో గ్రంథాలయ ప్రారంభోత్సవం గురించి

I am to announce to the House that a library facility has been provided in the Council premises for the convenience of the Members and it is going to be inaugurated by the Hon'ble Chief Minister today during the Tea-Break.

Now, Tea-Break for 15 Minutes.

**(The House then adjourned for Tea-Break at 11-09 AM for fifteen minutes)**

మ. 12.50

(టీ విరామనంతరం సభ తిరిగి మ.12.51 నిముషములకు ప్రారంభమయింది. అధ్యక్ష స్థానంలో గౌరవ ఛైర్మన్ ఉన్నారు)

MR. CHAIRMAN : Matters under Rule 311 and 70 are postponed. Papers included in the Agenda are deemed to HAVE BEEN LAID on the table. Now we take Condolence Motion.

సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the 31st Annual Report of Andhra Pradesh State Seeds Development Corporation Limited for the year 2007 - 2008, in compliance with Section 619-A(2) of the Companies Act, 1956,

2. A copy of the Annual Statement of Accounts of Transmission Corporation of Andhra Pradesh limited for the year 2007 - 2008, in conpliance with Section 619 -A (3) (b) of the Companies Act, 1956,

3. A copy of the Annual Report of Andhra Pradesh Power Generation Corporation Limited for the Year 2007 - 2008, in compliance with Section 619 - A of the Companies Act, 1956 and

4. A copy of the Annual Report of Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2007 - 2008, in compliance with Sections 617, 619, 619 - A & 619 - B of the Companies Act, 1956.

సంతాప తీర్మానం

మిస్టర్ ఛైర్మెన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన పరిషత్ మాజీ సభ్యులు గీట్ల జనార్థనరెడ్డి గారి మృతి పట్ల ~~ఈ~~ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తోంది.

శ్రీ గీట్ల జనార్దనరెడ్డి గారు 10-07-1938 తేదీన నాగారం గ్రామం, మంథని మండలం, కరీంనగర్ జిల్లాలో జన్మించారు. వీరు 1984 సంవత్సరంలో కృష్ణా జిల్లా స్థానిక సంస్థల నుండి రాష్ట్ర శాసన మండలి సభ్యులుగా ఎన్నికయ్యారు. వీరు రచయితగా, న్యాయవాదిగా, సాహితీ వేత్తగా, జిల్లా స్థాయిలో జర్నలిస్టుగా , సామాజిక వేత్తగా సేవలు అందించారు. వీరు కార్మికులు మరియు కర్షకుల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వారు జిల్లా అభివృద్ధికి కూడా ఎనలేని కృషి చేశారు. వీరు 22-10-2008 తేదిన మరణించారు. వీరి వయస్సు 72 సంవత్సరాలు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిముషాలు మౌనం పాటిద్దాం .

(సభ రెండు నిముషాలు మౌనం పాటించింది)

ఒక గౌరవ సభ్యుడు : అధ్యక్షా, గీట్ల జనార్దన రెడ్డి కృష్ణా జిల్లా కాదు, కరీంనగర్ జిల్లా నుండి గెలుపొందారు.

మిస్టర్ ఛైర్మన్ : రికార్డుల్లో అలాగే ఉంది. అదే చదివాను.

<u>సభాకార్యక్రమము</u>

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, మన ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా శాసన పరిషత్ ఆవరణలో మన గ్రంధాలయాన్ని ప్రారంభించడం సంతోషకరమైనటు వంటి విషయం. మా లాంటి వారు లోపలికి ప్రవేశించడానికి కొంచెం ఇబ్బంది అయి లోపలికి రాలేకపోయాము.

మిస్టర్ ఛైర్మన్: మీ కాన్సంట్రేషన్ లైబ్రరీ మీద ఉండాలి. ఇక్కడ కాదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు: అధ్యక్షా, తప్పకుండా ఉంటాము. మాకు చేతనైనంత మేరకు తప్పక ప్రయత్నం చేస్తాము. మీ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి గారిని కోరేది శాసన మండలిలో హౌస్ కమిటీలు మరియు స్టాండింగు కమిటీలు తమ సమావేశాల్ని నిర్వహించుకొనుటకు చాలా కంజెస్టెట్‌గా ఉంది. ముఖ్యమంత్రి గారు రావాలంటే కూడా చాలా కంజెస్టెడ్‌గా ఉంది. కావున కొత్త కాంప్లెక్స్‌కు శంఖుస్థాపన వారి హయాంలో చేయాలని సభ ద్వారా వారిని కోరుతున్నాను.

(అధికార పక్ష సభ్యులు శంఖుస్థాపనే కాదు, ప్రారంభోత్సవం కూడా మేమే చేస్తాం అని అన్నారు.)

SRI PUVVADA NAGESWARA RAO: I am not denying. I welcome. ఎవరైనా సరే, ఇప్పుడు వారు మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈ కాంప్లెక్స్‌కి, హాస్టళ్లకు కూడా శంఖుస్థాపన చేయమని కోరుతున్నాను. తర్వాత మళ్లీ ప్రారంభోత్సవం కూడా చేయవచ్చు. దానికి ఏమీ ఇబ్బంది లేదు. My wish is that he should do it. సభ తరపున ఈ అభ్యర్థనను సమర్పిస్తున్నాను.

శ్రీ కె. జానా రెడ్డి: అధ్యక్షా, ఇందాక సుబ్బారెడ్డి గారు ఒక ప్రశ్న వేశారు. వారి పోయిన సొమ్ము దొరికింది. ఆ విషయం కూడా ఆయనకు తెలియదు.

మిస్టర్ ఛైర్మన్: నాకు తెలుసు. అడిగే వరకే వారికే తెలుసు. తర్వాత ఏమీ ఉండదు. It is only matter for information. Let us not go into that. సుబ్బారెడ్డి గారూ, మీరు (హోమ్ మినిస్టర్) తర్వాత మీ ఛాంబర్స్‌లో ఈ విషయం గురించి మాట్లాడుకోండి. You can summon him and he .will come. That is good. It has come on the record. In this case you can talk to him later.

(అంతరాయం)

సుబ్బారెడ్డి గారూ, హోం మినిస్టర్‌తో, ముఖ్యమంత్రి గారితో మీరే మాట్లాడతారు. హౌస్‌లో అన్నీ చెపితే ఎట్లా,

శ్రీ చేరుపల్లి సీతారాములు : వారికి అదే అభిప్రాయం ఉంది. ఇది చాలా ముఖ్యమైన విషయం .

MR. CHAIRMAN: His attention is somewhere. ముఖ్యమంత్రి గారూ, కొత్త బిల్డింగ్ శంఖుస్థాపన గురించి మీకు సభ్యులు ఇంతకు ముందు కూడా చెప్పారు.

డా. వై.యస్.రాజశేఖర రెడ్డి: అధ్యక్షా, కౌన్సిల్‌కు సంబంధించినంత వరకు ఛాంబర్స్‌కు ఒక మంచి కాంప్లెక్స్ కట్టాలనే ఆలోచన ఉంది. దానికి సంబంధించి ప్లానింగ్ కూడా జరుగుతోంది. ఎన్నికలు సమీపిస్తున్నాయి కాబట్టి, ఈ టర్మ్‌లో కాకుండా వచ్చే టర్మ్‌లో నేనే శంఖుస్థాపన చేస్తాను. పూర్తి కూడా నేనే చేస్తాను.

(అధికారపక్ష సభ్యుల నుండి హర్షాతిరేకం )

మిస్టర్ ఛైర్మన్: శాసనపరిషత్‌కు ప్రత్యేకమైన విశాలమైన ఒక లైబ్రరీ కూడా మనకు వచ్చింది. అందులో గ్రంధాలు కూడా వచ్చాయి. శాసన పరిషత్‌కు సంబంధించి 1958 సంవత్సరం నుండి 1985 సంవత్సరం వరకు అన్ని పుస్తకాలు వచ్చాయి. తరువాత సంవత్సరాలకు సంబంధించిన పుస్తకాలు కూడా వచ్చాయి. అనేక గ్రంథాలను కూడా సేకరించాము. లా సబ్జెక్టులో ఇంటర్నేషనల్ లా, సోషియాలజీ, హిస్టరీ, జాగ్రఫీ, ఐ.టి.కి సంబంధించిన గ్రంథాలు కూడా అక్కడ ఉంటాయి. అక్కడ ఎక్కువ సమయం కేటాయిస్తే యుటిలిటీ బాగుంటుంది. ఉపయోగకరమైన సలహాలు వస్తాయి. ఇండిపెండెంట్‌గా అన్ని వింగ్‌లు పనిచేస్తున్నాయి. అందుకు సభ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతోంది.

Now presentation of petitions Sri Radha Krishna garu.

మ.1.00

## <u>అర్జీల సమర్పణ</u>

శ్రీ బూదాటి రాధాకృష్ణయ్య: అధ్యక్షా, 2007-2008లో బయో మ్యాస్ట్ ప్లాన్స్ టార్గెట్ గవర్న్‌మెంట్ ఆఫ్ ఇండియా మన రాష్ట్ర ప్రభుత్వానికిస్తే, అవి ఫుల్ ఫిల్ కాలేదు. దీనికి కారణం కొంత అధికారుల యొక్క నిర్లక్ష్యమని పిటీషన్ వచ్చింది, దయచేసి దీని పై చర్య తీసుకోండి.

(పిటీషన్‌ను ఛైర్మన్ గారికి పంపించారు)

SRI B. KAMALAKER RAO: Mr. Chairman, Sir, I beg to submit a Petition received from the Contract Lecturers Association for regularization of their services. Therefore, I request you kindly to instruct the concerned officials to forward the same to the Committee on Petitions to examine and to take immediate necessary action into the matter. I thank the Hon'ble Chairman for having given me this opportunity to submit a Petition.

శ్రీ నాగపురి రాజలింగం: అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లో వివిధ కారణాలచేత చిన్నతరహా పారిశ్రామికులు సిక్ యానిట్స్‌గా మారిపోయి నష్టపోయి ఉన్నారు, వారిని ఏపిఎస్ఎఫ్‌సి అధికారులు వేదిస్తున్నట్లు ఫిర్యాదు వచ్చింది. దీని గురించి విచారణ జరిపించి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

(పిటీషన్‌ను ఛైర్మన్ గారికి పంపించారు)

SRI D. RAMI REDDY: Mr. Chairman, Sir, we have given a Notice under Rule 311 to the Secretary, Legislature Secretariat and we want to know as to when it would be posted for discussion.

MR.CHAIRMAN: Yes, I have received your Notice and same is posted for discussion on 05th December, 2008.

## లఘుచర్చ

## విద్యార్థులకు ఉపకార వేతనాల పంపిణీ, రుసుము, భోజనశాల ఖర్చుల తిరిగి చెల్లింపు గురించి (కొనసాగింపు)

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, షార్ట్ డిస్కషన్స్ స్కాలర్‌షిప్స్, హాస్టళ్లలో సౌకర్యాల మెరుగుదల తదితర అంశాల గురించి ప్రసంగించుటకు అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈనాడు సమాజంలో విద్యపట్ల విపరీతమైన ఆసక్తి పెరిగినటువంటి దృష్ట్యా, పేద, బడుగు, బలహీన వర్గాలు విద్యను అందుకోవాలనే ఆలోచన విపరీతంగా వస్తున్నటువంటి నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ముదావహంగా ఉన్నాయని నేను భావిస్తున్నాను. ఆ నేపథ్యంలోనే గత నాలుగు సంవత్సరాల నుంచి హాస్టళ్లకు సంబంధించిన మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్పుల పెంపుదల విషయంలో, ఫీజుల రాయితీల విషయంలో బాగా పెంచిన మాట వాస్తవమైనా, క్రింద పనిచేసే అధికార యంత్రాంగం సరిగా పనిచేయకపోవడం వలన, ప్రభుత్వం అనుకున్న ఫలితాలను సాధించలేకపోతున్నదన్నదనే వాస్తవాన్ని మనం గుర్తించవలసిన అవసరం ఉన్నదని నేను భావిస్తున్నాను. సమానత్వాన్ని గురించి రాజ్యాంగంలో పొందుపరిచిన నేపథ్యంతో ఆర్థిక సమానత్వం కోసమే, ఈ స్కాలర్‌షిప్పుల యొక్క పెంపుదలను అనివార్యం అనేది మనం తెలుసుకోవాలి. ఆ నేపథ్యంలోనే ప్రభుత్వం పెంచుతున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

విద్యకు పేదవాడని, ధనికుడని, కులమతాలుగాని, ఈర్ష్యా, అసూయలుగాని ఏవి ఉండవు. అలాంటి విద్యను ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చే ప్రయత్నంలో ఈ స్కాలర్‌షిప్పులు పెంచినటువంటి సంక్షేమ

పథకాలు, అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లుతున్నప్పటికీ కూడా క్రింద స్థాయిలో, సరిగా కార్యక్రమ నిర్వహణ జరగకపోవడం అనేది మనం గమనిస్తున్నాం. నిన్ననే అనేక మంది గౌరవ సభ్యులు ఈ సందర్భాన్ని గురించి చర్చించిన నేపథ్యంలో, గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ స్పీకరు గారు ఇచ్చిన సూచన మేరకే హాస్టళ్లను తనిఖీ చేయడం, బిసీ కమిటీలో మెంబర్‌గా బిసి హాస్టళ్లను మేము తనిఖీ చేసినటువంటి నేపథ్యంలో హాస్టళ్లలో దొర్లినటువంటి తప్పులను, కొన్ని ఇబ్బందికరమైన పరిస్థితులను బిసి కమిటీ ద్వారా రిపోర్ట్ చేయడం కూడా జరిగింది.

ఇక్కడ ఒక విషయం మనం గుర్తుంచుకోవాలి. అల్టిమేట్‌గా పిల్లల నోర్లు కొట్టేటువంటి కొన్ని కార్యక్రమాలు హాస్టళ్లలో జరుగుతున్నట్లు మా దృష్టికి వచ్చిన అంశాలను మేము అక్కడికక్కడే అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. బిసీ హాస్టల్స్ గాని, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌లోగాని మౌలిక అవసరాలను పెంచాల్సిన అవసరాన్ని మరొకసారి నేను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం జరుగుతుంది. ఇక్కడ ఇంత బాగా మనం హాస్టళ్ల యొక్క అభివృద్ధి కోసం, స్కాలర్‌షిప్పుల రియంబర్స్‌మెంట్ గురించి శ్రద్ధ తీసుకుంటున్న నేపథ్యంలో అవినీతి చోటుచేసుకుంటే.. అది పిల్లల నోర్లు కొట్టినట్లవుతుంది. దీనిని ప్రత్యేకంగా, దృష్టిలో పెట్టుకోవాల్సిన అవసరం ఉందని చెప్పి, అధికార యంత్రాంగం, మంత్రివర్గం అందరు కూడా దయచేసి, ఆ విధమైన డైరెక్షన్స్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. కొన్ని చోట్ల జరుగుతున్న ఇబ్బందులను గమనించినప్పుడు అక్కడి అధికారులు చేస్తున్న కొన్ని నిర్వాహకాల గురించి మా దృష్టికి వచ్చిన అంశాలను అక్కడికక్కడే బిసీ కమిటీ దృష్టికి తీసుకురావడం జరిగింది. స్కాలర్‌షిప్పులు పెంచిన అంశాన్ని గురించి బిసి మినిష్టర్ గారు కూడా ఇక్కడ ఉన్నారు. సదరు విషయంలో ఆన్‌లైన్ సౌకర్యాన్ని ఒకటి పెట్టడం జరిగింది. దయచేసి, బిసి మినిష్టర్ గారు దీనిని గమనించాలి, ఆ ఆన్-లైన్ సౌకర్యం బాగాఉందిగాని, అప్లికేషన్ రిసీవ్ చేసుకోవడంలో చాలా అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఆ అప్లికేషన్లను కూడా పరిగణనలోనికి తీసుకునే విషయంలో మంత్రిగారు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

నేను గతంలో ప్రభుత్వ ఆదేశం మేరకు హాస్టల్స్‌ని తనిఖీ చేసినప్పుడు కడపలో ఉన్న రెండు బాలికల హాస్టల్స్‌కు సంబంధించి అక్కడి బాలికలకు రక్షణ లేని విషయాన్ని, రక్షణ లేకపోవడం వలన ఆ బాలికల మీద అకృత్యాలు జరుగుతున్నాయి అన్న విషయాన్ని దొంగలు లోనికి ప్రవేశిస్తున్నారనే విషయాన్ని తెలియజేయడం జరిగింది. ముఖ్యంగా బాలికల హాస్టల్స్‌లో సెక్యూరిటీ గార్డ్‌లను నియమించే విషయంలో ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరమున్నదనే విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

ఇప్పుడు స్టడీ సర్కిల్స్‌లో వాటికి సరైన అధికారులు లేకపోవడం వలన కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయి. కర్నూల్లో బిసీ స్టడీ సర్కిల్ ఉంది. దానికి ఆఫీసర్ లేకపోవడం అనే విషయంలో సరిగా నిర్వర్తించలేకపోతున్నారనే విషయాన్ని కూడా తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. వాటి అధికారులను నియమించే విషయంలో కూడా డెప్యుటేషన్ మీద గాని, రెగ్యులర్ బేసిస్ మీద గాని వెంటనే నియమించి, ఏ.పి స్టడీ సర్కిల్ విషయంలో, బిసీ స్టడీ సర్కిల్ విషయంలో కూడా శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

ఈ నేపథ్యంలో అన్ని ఫీజుల రాయితీలు ఏర్పాటుచేసారు కాని, ఐఐటికి సెలెక్టైన పిల్లలకు కూడా రాయితీ ఇస్తే బాగుంటుంది. అలాంటి పేద విద్యార్థులకు సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బిసీలకు సంబంధించిన ఐఐటి మరియు

ట్రిబుల్ ఐటికి సెలెక్ట్ అయిన పిల్లలకు కూడా ఫీజు రియంబర్స్‌మెంట్ ఇచ్చేవిషయంలో కూడా ఈ ప్రభుత్వం ఆలోచన చేయాల్సినదిగా నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

కాగ్ నివేధికలో స్పష్టంగా రెండే విషయాలు బయటపడ్డాయి "హాస్టల్స్‌లో సంఖ్య తప్పుడుగా ఉన్నది" అని ఒక మాట చెప్పబడింది. అంటే హాజరు శాతం గాని, ఎన్రోల్‌మెంట్‌లోగాని కొన్ని తప్పులు దొర్లుతున్నాయనే విషయం బిసీ కమిటీ దృష్టికి కూడా వచ్చింది. దానిని సరిచేయాల్సిన బాధ్యత మన మీద ఉన్నదనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

అపరిశుభ్రత, మౌలిక అవసరాలు, ఈ రెండింటి మీద ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొని, పేద, బడుగు, బలహీన వర్గాలకు మంచి విద్యను అందించే పాఠశాలలను నెలకొల్పాలి. కొంత మంది కలెక్టర్లు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని, పేద విద్యార్థులైన ఎస్సీ, ఎస్టీ, బీసి మెరిట్ విద్యార్థులందరినీ కార్పోరేట్ విద్యాసంస్థలు అంటే చైతన్యా, నారాయణలాంటి కళాశాలల్లో చేర్చడం అనేది, సరైనదికాదని నా అభిప్రాయం. ప్రభుత్వమే ప్రత్యేకంగా ఒక కార్పోరేట్ వ్యవస్థను, కాలేజీలను నెలకొల్పి, మంచి లెక్చరర్స్‌ని నియమించి అక్కడ పేద విద్యార్థులందరినీ చేర్పించి, వాళ్లకు మంచి సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత తీసుకోవాలి తప్పా, వ్యాపారంలా చేసే సంస్థలలో దయచేసి, పేద విద్యార్థులను తీసుకువెళ్ల అక్కడ కుక్కి, దానికి స్కాలర్‌షిప్పులు ఇవ్వడమనేది న్యాయబద్ధమైనది కాదు కాబట్టి, మన ప్రభుత్వమే నిర్వహించాలని చెప్పి, ఈ సందర్భంగా నేను కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

మ. 1.10

SRI SYED ALTAF HYDER RAZVI:- Mr. Chairman, Sir regarding disbursement of scholarships and reimbursement of fee and mess charges to the students of various categories such as Scheduled Castes, Scheduled Tribes, Backward Classes and Minorities, it has been brought to our notice that in the recent past some of the Educational Institutions in the state are not allowing the students to appear for various kinds of examinations for the reason that the Government is not reimbursing the fee within a period of time causing a lot of inconvenience to them. Under such circumstances, I request the Hon'ble Chief Minister kindly to direct the concerned officials to examine the same and accordingly issue necessary instructions to the concerned educational institutions, otherwise, the students will have to forego an academic year.

Further, due to the delay in disbursement of scholarships to the minority students, pertaining to the last academic year, they had suffered a lot and for the current year, though it is the month of December, still the Government has not yet initiated any action to reimburse the scholarship amount to the minority students pursuing pre-metric and post-metric studies. Therefore, I request the Government to examine the matter and take immediate necessary action.

Secondly, recently, it has come in the newspapers that still, more than five lakh students of SC, ST and BC communities could not get the scholarship amounts due to non-opening of the bank accounts by the students themselves in the specified banks. In this regard, I request the Government through the Chair, to examine the matter and ensure that these students are opened their bank accounts and the scholarship amount is deposited in their accounts enabling them to pursue their studies without any inconvenience.

Thirdly, regarding mess and other charges to the students of minority category, it has been said time and again that they would be paid the said charges on a par with the students of BC category. Due to non-payment of such charges to the minority students on par with the BC category, they are facing a lot of problems. Therefore, I request the Government kindly to examine the matter and take immediate necessary steps to extend such benefits to the minority students without any delay.

Further, as you are aware that in the recent past, the Sachar Committee had observed in its report submitted to the Government of India that the minorities in the country are backward educationally, socially and economically. I am thankful to the Government and I also appreciate Dr. Y.S. Rajasekhara Reddy, the Hon'ble Chief Minister for having initiated various steps for the upliftment of the minorities in various aspects in the state. At the same time, I request once again the Hon'ble Chief Minister to ensure that the students of minority community are also paid the mess and other charges on a par with the students of BC category.

I thank the Hon'ble Chairman for having given me this opportunity to put forth my request before the Government for its consideration.

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఈరోజు యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీ వికలాంగుల విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ చెల్లింపులలో కాని, మెస్ చార్జీలు హెచ్చింపు చేయడంలో కాని స్వల్ప వ్యవధి చర్చపై నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఇదివరకు అందరు ప్రసంగించారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని మాత్రం ఈ సంవత్సరం స్కాలర్‌షిప్పుల మంజూరీలో పిల్లల తల్లిదండ్రుల యొక్క వార్షిక ఆదాయం ఒక లక్ష రూపాయలకు పెంచినందుకు ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ''న భూతో న భవిష్యత్'' అన్న రీతిగా ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయనటువంటి సాహసం మన రాష్ట్ర ప్రభుత్వం చేసినందుకు కూడా అభినందిస్తున్నాను. ఒకే ఒక పాయింట్ ఏమంటే మన రాష్ట్రంలో సుమారు ఒక లక్ష ముప్పై వేల మంది యస్.యస్.సి విద్యార్థులు పరీక్ష వ్రాస్తున్నారు. పరీక్ష వ్రాస్తున్నటువంటి విద్యార్థులకు మాత్రం వార్షిక ఆదాయం పన్నెండు వేల రూపాయలకు మాత్రమే పరిమితం చేశారు. ఇతరత్రా స్కాలర్‌షిప్పుల కొరకు మాత్రం ఒక లక్ష రూపాయలకు ఎలా ఉంటుంది, పరీక్ష ఫీజు విషయంలో వస్తే మాత్రం పన్నెండు వేలు రూపాయలకు ఎలా ఉంటుంది. కాబట్టి దీంట్లో మాత్రం వివక్షత ఉన్నది. రూ.150/- మినహాయింపు చేయడంలో మాత్రం వార్షిక ఆదాయం పన్నెండు వేలు రూపాయలకు మాత్రమే పరిమితం చేశారు. దాని గురించి గత రెండు సంవత్సరాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

ఇతరత్రా అన్ని స్కాలర్‌షిప్పుల కొరకు మీరు వార్షిక ఆదాయం రూ.ఒక లక్షకు పెంచారు. దీనికి మాత్రం రూ. పన్నెండు వేలు పరిమితం చేశారు. దీన్ని కూడా రూ.లక్షకు పెంచినట్లైతే సాధారణమైనటువంటి బి.సి, యస్.సి, యస్.టి విద్యార్థులకు లాభం చేకూరే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇప్పటికైనా ముఖ్యమంత్రిగారు దీన్ని పరిశీలించి సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నాం, ఇన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి ఇదొక లెక్క కాదు.

కాబట్టి దీనికి సంబంధించిన విషయంలో కూడా బాగా పరిశీలన చేయాలి. మెట్రిక్ స్థాయిలో ఉన్నటువంటి ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకు సుమారు రూ. నలభై వేల వరకు కూడా మినహాయింపు ఇస్తున్నటువంటి ఉదంతం ఉన్నది. ఎం.బి.ఎ, ఎం.సి.ఎ చదువుతున్న విద్యార్థులందరికి కూడా ఇది వర్తింపచేస్తున్నారు, కాని మామూలుగా యస్.యస్.సి చదువుతున్న విద్యార్థులకు యస్.యస్.సి ఫీజు రూ.150/- మినహాయింపు చేయడంలో మాత్రం మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రం సరైన విధానంగా ఆలోచన చేయడం లేదు. కాబట్టి తప్పనిసరిగా ఆలోచన చేసి ఇంత మందికి సహాయం చేస్తున్నాం కాబట్టి వీరికి కూడా ఫీజు మినహాయింపు చేసి సహాయం అందిస్తారని ఆశిస్తున్నాను. ఇతరత్రా మెస్ చార్జీలలో మాత్రం చాలా అపోహలు ఉన్న మాట వాస్తవం. చాలా మంది పిల్లలు యూనివర్సిటీలలో చదవక పోయినప్పటికి కూడా అందులోనే బాగా మకాం వేసి మెస్ చార్జీలను వినియోగిస్తున్నట్లుగా బాగా ఆరోపణలు వస్తున్నాయి. ఆ ఆరోపణలు కూడా సరిగా ఉండేటట్లుగా, సరైనటువంటి విధంగా అయిదు శాఖలు ఈయొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. అయిదు శాఖల ద్వారా డిఫరెంటుగా ఈ ప్రయోజనం పొందుతున్నటువంటి వివరాలు రావడం వల్ల మన రాష్ట్ర ప్రభుత్వానికి పేరు రావడం లేదు. కాబట్టి సమన్వయంతో ఎంత మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు, ఎంత మంది ఆర్థిక లాభం పొందుతున్నారు అనేది స్పెసిఫిక్‌గా ఉన్నట్లైతే మన రాష్ట్ర ప్రభుత్వానికి క్రెడిట్ రావడానికి అవకాశం ఉంటుంది.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను మన రాష్ట్రంలో ఉన్నత విద్య చదువుతున్న వారు ఎంత మంది? దాంట్లో స్కాలర్‌షిప్పులు పొందుతున్నవారు ఎంత మంది? అందులో ఎంత మందికి ఆర్థిక లాభం చేకూరింది, ఎంత డబ్బు స్కాలర్‌షిప్స్ ద్వారా మంజూరు చేస్తున్నాం అనేది స్పెసిఫిక్‌గా ఉన్నట్లైతే బాగా లాభం చేకూరే అవకాశం ఉంటుందని కూడా ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ కూడా గత సమావేశాలలో చర్చలు జరిగినప్పుడు సాంఘిక సంక్షేమ మంత్రిగారు తప్పకుండా ఈ సంవత్సరం ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్స్ ఇస్తామనే మాట చెప్పారు. కాబట్టి ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లలో అయిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంత ప్రయోజనం చేకూరింది, ఎనిమిదవ తరగతి వారికి ఎంత మందికి ప్రయోజనం చేకూరుతుంది, అదే విధంగా యస్.యస్.సి వారికి ఎంత మందికి ప్రయోజనం చేకూరుతుంది అనేది కూడా స్పెసిఫిక్‌గా ఉన్నట్లైతే బాగుటుంది. అన్ని శాఖలకు సంబంధించి ఉంది, కేవలం యస్.సి వాళ్లకే కాకుండా యస్.టి, బి.సి మైనారిటీలకు కూడా చాలా సంతోషం. మైనారిటీ పిల్లలకు మాత్రం చాలా చక్కగా స్కాలర్‌షిప్పులు అందుతున్నాయి. దానికి అనుగుణంగా ప్రయోజనాలు కూడా చాలా చేకూరుతున్నాయి. అదే విధంగా యస్.సి, యస్.టి, బి.సిలకు కూడా ఆ యొక్క ప్రయోజనాలు చేకూరేటట్లుగా అటువంటి కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చిన మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నల్లమిల్లి శేషారెడ్డిః అధ్యక్షా, ఏ ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా అక్కడ నీరు కావాలి. ప్రాంతాలకు నీరు ఎంత ముఖ్యమో ఏ కుటుంబం అభివృద్ధి చెందాలన్నా విద్య కావాలి. ఇవి రెండు మన ముఖ్యమంత్రి గారికి తెలుసు కాబట్టే ఒక ప్రక్క జలయజ్ఞం, రెండవ ప్రక్క విద్యాయజ్ఞం చేస్తున్నందున ముఖ్యమంత్రి గారిని నేను సభ తరఫున

అభినందిస్తున్నాను. ఎందుచేతనంటే స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలు పూర్తి అయినా ఇంకా యస్.సి, యస్.టి, బి.సి పిల్లలు ఎందుకు వెనుకబడుతున్నారంటే ఆ కుటుంబాలలో విద్య అందకపోవడం దానికి కారణం. విద్య ఎందుకు అందడం లేదంటే ఫీజులు కట్టలేని పరిస్థితి ఏర్పడుతోంది. ఒక రిక్షావాడు కాని, తాపీ పనివాడు కాని లేదా ఒక పెయింటర్ పిల్లవాడు కాని చదువుకోవాలంటే తప్పనిసరిగా ఫీజు రీయింబర్స్‌మెంటు కావాలి. రాష్ట్ర చరిత్రలోనే కాదు దేశ చరిత్రలోనే మొట్ట మొదటిసారిగా ఇటువంటి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి గారిని అభినందిస్తూ, ఎవరికైతే యస్.సి, యస్.టి, బి.సి పిల్లలకు రీయింబర్స్‌మెంటు ఇస్తున్నారో అలాగే ఇ.బి.సిలకు సంబంధించిన ఒక రెడ్డి కాని, కాపు కాని, బ్రాహ్మణుడు కాని ఎవరైనా కాని వాళ్లకు కూడా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంటు చేయవలసిన బాధ్యత ఉంది. రూ. ముప్పై రెండు కోట్లు ఇవ్వడం జరిగింది కాని అది ఏ మాత్రం సరిపోదు కాబట్టి ఎవరైతే ఇ.బి.సి వారు ఉన్నారో వాళ్లందరికి కూడా ఇటువంటి ఫీజు రీయింబర్స్‌మెంటు చేస్తే అప్పుడు విద్యాయజ్ఞం సఫలవంతం అయి ఆంధ్ర రాష్ట్రం విద్యాయజ్ఞంలో మునుగుతుంది అని తెలియజేసుకుంటూ మరొక విషయం ఏమిటంటే ఈనాడు మనం అవకాశం ఇస్తున్న స్టూడెంట్సుకు మోటివేషన్ అన్నది ఇంపార్టెంట్. మనకు ముఖ్యమంత్రి గారు ఉన్నారు, బోస్ గారు ఉన్నారు కాబట్టి మొత్తం రాష్ట్రంలో ఉండే స్టూడెంట్సుకు కనీసం పదిహేను రోజులకు ఒకసారి ఒక మంచి మోటివేట్ చేసే వ్యక్తిని మనం అపాయింట్ చేసుకుని పర్మినెంట్‌గా స్టూడెంట్స్‌లో ఒక మోటివేషన్ తీసుకువస్తే బాగుంటుందని తెలియజేస్తూ ఈ సభా ముఖంగా నేను బోస్ గారిని అభినందిస్తున్నాను ఎందుచేతనంటే ఈనాడు బ్యాక్‌వర్డ్ హాస్టల్స్ అన్ని కూడా ఆయన యొక్క శక్తి సామర్థ్యం మరియు సిన్సియారిటీతో కార్పోరేట్ స్థాయికి వెళుతున్నాయి. Thank you sir.

మ. 1.20

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, రాష్ట్రంలోని యస్.సి., యస్.టి. విద్యార్థులు అందరూ హాస్టళ్లల్లో లేరు. పదవ తరగతి, ఐదవ తరగతి, ఆరవ తరగతి చదువుతున్నారు. ఒకే స్కూల్లో ముస్లీమ్ మైనారిటీ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇస్తున్నారు. అదే స్కూల్లో చదువుతున్న యస్.సి., యస్.టి., బి.సి. తక్కిన విద్యార్థులకు ఏ రకమైనటువంటి ప్రయోజనం పొందక విచక్షణాభావం జరుగుతోంది. కాబట్టి హైస్కూల్లో చదివేటటువంటి ముస్లీం మైనారిటీ విద్యార్థులకు ఏ విధంగా ప్రయోజనాలను కల్పిస్తున్నారో, అదే ప్రయోజనాన్ని యస్.సి., యస్.టి., బి.సి. విద్యార్థులకు కూడా కల్పించాలనేది ఒకటి, రెండవది పదవ తరగతి పరీక్షా ఫీజు పెంచిన విషయంలో వైట్ రేషన్ కార్డు వున్నటువంటి అందరు విద్యార్థులకు ఫీజులో మినహాయింపు యివ్వాలి. యస్.యస్.సి. బోర్డు వారు ఫీజు విషయమై ఈ సంవత్సరం ఫైనాన్స్ శాఖకు ఫైల్ పంపారు. ఫైనాన్స్ డిపార్టుమెంటు వారు ఫైల్‌ను త్రిప్పి పంపారు. కాబట్టి ఎవరెవరైతే ఈ సంవత్సరం పదవ తరగతి పరీక్షా ఫీజు కట్టారో,వారందరికి తిరిగి బోర్డు రీ ఎంబర్స్ చేసే విధంగా ఆదేశాలు ఇవ్వాల్సిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

MR. CHAIRMAN : Sri Siva Reddy garu, మినిస్టర్ గారు రిప్లై ఇచ్చినతరువాత, you can take lead in the clarifications. ఏమన్న సూచనలుంటే చేయండి. What ever you want.

శ్రీ ముండ్ల వెంకట శివారెడ్డి: అధ్యక్షా, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ''అందరికి విద్య - అందుబాటులో విద్య " సమాజంలో అసమానతలు తొలగించాలనిచెప్పి సాంకేతిక విద్య, ఇంకా ఇతరాత్ర టెక్నికల్ ఎడ్యుకేషన్స్, అలాగే విద్య వైద్యం అందరికి అందుబాటులో వుంచాలని, అలాగే సంక్షేమబాటలో కూడా ముందుకుపోవాలని ఎన్నో పథకాలను ఈ ప్రభుత్వమైనా, గత ప్రభుత్వాలైనా ప్రవేశపెట్టడం జరిగింది. కానీ, స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాల కాలం దాటినప్పటికి, ఇప్పటికి ఎందుకు మనం

మన లక్ష్యాలను చేరుకోకపోతున్నామనే దానికి కారణం కూడా పెద్దలు ఎన్నో సార్లు ఆలోచించారు. మరొకసారి కూడా పెద్దలంతా ఆలోచించాలని నేను ఈ సందర్భంగా మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. ఎందుకంటే ఎన్నో నిధులు ప్రభుత్వం విడుదల చేస్తోంది. నిన్న సభ్యులు, శ్రీ బి. చంగల్‌రాయుడుగారు బడ్జెట్ గురించి సభలో మాట్లాడడం జరిగింది. బడ్జెట్‌లో ప్రపోజల్స్, ఎస్టిమేషన్స్‌ను వుంటాయనేది మీ అందరికి తెలిసిన విషయమే. ఎక్స్‌పెండిచర్ లాస్టులో వుంటుంది. ఆ ఎక్స్‌పెండిచర్ నిధులు ఖర్చు పెట్టే విషయంలో అడ్మినిస్ట్రేషన్‌లో మనం ఎందుకు ఫైల్యూర్ అవుతున్నామనే దానిపై నియంత్రణ వుంచాల్సిన అవసరం ఎంతో వుంది. ఇన్ని పథకాలు రాష్ట్రంలో ప్రభుత్వం అమలు చేసినప్పటికీ, బాల కార్మిక వ్యవస్థలో మన రాష్ట్రం భారత దేశంలో రెండవ స్థానంలో ఎందుకు వున్నాం. హెచ్.ఐ.వి. బాధితుల్లో మన రాష్ట్రం దేశంలో రెండవ స్థానంలో ఎందుకు వున్నాం. అలాగే లిట్రసీలో మన రాష్ట్రం, దేశంలో ఇరవై ఒకటవ స్థానంలో ఎందుకు వుందనే విషయమై, పెద్దలు, మిత్రులు ఆలోచించాల్సినటువంటి అవసరం, ఆవశ్యకత ఎంతైనా వున్నదని మాత్రమే నేను తెలియజేసుకుంటున్నాను. ఎన్ని నిధులు ఇచ్చినప్పటికి, ఎందుకు ఇలా జరుగుతుందనేది మనం ఆలోచిస్తే, అవినీతి చోటుచేసుకుందనేది కారణమని మనకు తెలుస్తుంది. అవినీతి ఎవరు చేస్తున్నారనేదాన్ని ప్రక్కకు పెడదాం. అందుకు కారణం తల్లిదండ్రులు కావచ్చు, ఉపాధ్యాయులు కావచ్చు, అధికారులు కావచ్చు, అనధికారులు కావచ్చు, ప్రభుత్వం కావచ్చు. కానీ నియంత్రణ లోపించిందనే మాట వాస్తవం, అవినీతి జరుగుతుందనే మాట వాస్తవం. దీన్ని అరికట్టాల్సిన బాధ్యత మనందరిపైనా వుంది. లేకపోతే అభివృద్ధికై మేము నిధులు ఇచ్చాం, "అభివృద్ధి శూన్యం - నిధులు ఘనం" అన్న పరిస్థితికి రాకూడదు. ఆరోజే ఇచ్చిన నిధులకు ఒక సార్థకత, ఒక పరమాత్మం వస్తుందనేదిగా మనం భావించాలి. ఎందుకంటే ఇది పెద్దల సభ కాబట్టి, ఇట్లాంటి అడ్మినిస్ట్రేటివ్ ల్యాప్‌సెస్ ఎక్కడున్నాయనేది గ్రహించాల్సిన బాధ్యత మనందరిపైనా వుంది. దీన్ని ఇంకా స్ట్రీమ్‌లైన్ చేసి, నియంత్రణను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా వుందని నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఈమధ్యన జరిగిన విషయాలను తీసుకుంటే, ఎన్నికలొస్తున్నాయనే భావనలో తొందర, తొందరగా పథకాలను, కార్యక్రమాలను చేయాలనే ఆలోచనలో కాకుండా చర్యలు తీసుకోవాలి. బి.సి. లేడీస్ హాస్టళ్లను నియోజకవర్గానికి ఒకటి చొప్పున ఇచ్చారు. కానీ హాస్టళ్లలో 294 మంది ఉపాధ్యాయులను, వార్డెన్స్‌ను రిక్రూట్‌మెంట్ ను యుద్ధప్రాతిపదికన చేపట్టడం జరిగింది. రిక్రూట్‌మెంట్‌లో స్టేట్‌వైడ్ పరీక్ష లేదు. త్వరపడి రిక్రూట్‌మెంటు చేసుకుని, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటు అవకతవకలకు దారి తీసేందుకు అవకాశం కల్పించింది. అయితే, రిక్రూట్‌మెంట్ ప్రాసెస్‌లో కూడా ప్రాపర్ ప్లానింగ్ వుండి వుంటే హాస్టళ్లలో నూతన విద్యార్థుల సంఖ్య పెరగడానికి అవకాశం వుండేది. సభ్యులు, శ్రీ బి.చంగల్‌రాయుడు గారు అడిగినప్పుడు నేను సభలో మాట్లాడదామని అనుకున్నాను. కడప జిల్లాలోని కోడూరు నందు తొమ్మిది మంది, బద్వేల్‌లో నలుగురు అలాగే రాజంపేటలో ఏడుగురు విద్యార్థులు చేరే పరిస్థితి ఎందుకు వచ్చింది? ప్రభుత్వం అంత పెట్టుబడి హాస్టళ్లపై పెట్టి కూడా విద్యార్థుల సంఖ్య అంత తక్కువగా వుండడానికి కారణమేమిటి? The delay in analyzing the things in proper planning, అందుకోసమే ప్రభుత్వం ఏదైనా చేసే ముందు పూర్తి స్థాయిలో ముందు చూపుతో ఆలోచించి, ఎన్నికలొస్తున్నాయనే ఉద్దేశంతో కాకుండా చేసినట్లైతే బాగుంటుందని నా ఉద్దేశం. స్కాలర్ షిప్పులు అందించడం, ఫీజు రీ ఎంబర్స్‌మెంటు చేయడం జరుగుతోంది. కానీ ఇప్పటికీ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారు. అక్కడ విద్యార్థులకు, డిపార్టుమెంటు వారికి అధికారులకు అంటే ప్రభుత్వాధికారులు కాదు. కాలేజీ స్టాఫ్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజ్‌మెంటుకు తగాదా వచ్చే పరిస్థితి వస్తుంది. ఎందుకంటే నిన్న పెద్దలు, శ్రీ చుక్కా రామయ్య గారు అన్నట్టు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఇరవైవేల రూపాయలు ఇస్తున్నట్టు చెప్పడం జరిగింది. యాభైవేలరూపాయలు ఇచ్చే చోట, ఇరవై వేల రూపాయలు ఇస్తున్నప్పుడు మేనేజ్‌మెంటుకు విద్యార్థులకు మధ్య గొడవలు రావడానికి అవకాశాలు వున్నాయి. ఇబ్బందులు వస్తాయి. వాటిని రెక్టిఫై చేసే విధంగా సభలో వున్నటువంటి పెద్దలు ఇంకా ఆలోచన చేసి, డైరెక్టుగా ఇన్స్టిట్యూట్‌కు ఫీజు రీ ఎంబర్స్‌మెంటు విషయంలో

చర్యలు తీసుకోకపోతే, రాబోయే కాలంలో విద్యార్థులకు ఇబ్బందులు ఎదురు అయ్యే పరిస్థితి వుంటుంది. ఇంతకు ముందు చెప్పినట్టుగా, విద్యార్థులు బ్యాంకుల్లో రూ. 500/- లు పెట్టి అకౌంటు ఓపెన్ చేయమనే విధానం బాగాలేనది అందరికి తెలిసిందే. ఎందుకంటే స్కాలర్‌షిప్పు మొత్తం 900/- రూపాయలైతే, 500/- రూపాయలు పెట్టి అకౌంట్ చేయమనడం ఏమి బాగాలేదు. అందుకు అనుగుణంగానే, ప్రభుత్వం ఆన్‌లైన్ సిస్టాన్ని ప్రవేశపెట్టి ముందుకు పోతున్నారు. చాలా బాగుంది. ఇంకా ప్రాపర్ ప్లానింగ్ వుంటే మరింత ముందుకు పోవడానికి అవకాశం వుంటుందని నేను ఈ సందర్భంగా మనవి చేసుకుంటున్నాను. వెల్ఫేర్ హాస్టళ్ల విషయానికొస్తే, నేను పెద్దగా ఆ విషయాన్ని ప్రస్తావించనక్కర్లేదు. మనం కాగ్ నివేదికలోని అంశాలను చూశాం. అందుపై హై కోర్టు ధర్మాసనం ప్రభుత్వంపై కొన్ని తప్పులు దొర్లాయని అక్షింతలు వేయడం జరిగింది. అట్లే లోకాయుక్త సంస్థ, Human Rights Index లో కూడా దీనిపై చర్చ జరిగింది. ఏది ఏమైనప్పటికి, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు లోపాలున్నాయని గ్రహించి, వాటిని శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులను పర్యవేక్షించి, హాస్టళ్లలోవున్న లోపాలను గుర్తించి వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురమ్మని గతంలో కోరడం జరిగింది. అయినప్పటికి ఇప్పటికి రాష్ట్రంలో చాలా చోట్ల అవకతవకలు జరుగుతున్నాయి. ఈరోజు కడప జిల్లాలోని బద్వేల్ నందలి హాస్టల్‌కు మూడు, నాలుగు నెలల నుండి నిధులు అందలేదు. విద్యార్థులకు ఇచ్చే గ్రుడ్డు, అరటిపండ్లు డబ్బులు రాలేదనే కారణంతో గత నెల ఒకటవ తేదీ నుండి ఆపివేయడం జరిగింది. నిధులున్నాయి. బడ్జెట్ అలకేషన్ జరుగుతుంది. కానీ ఎక్కడ లోపం వుందనే దాన్ని గుర్తించాల్సిన అవసరముంది. నిధులు హాస్టళ్లకు చేరక, అడ్మినిస్ట్రేటివ్ ల్యాప్సెస్ జరుగుతున్నాయి. దాన్ని నియంత్రించాల్సిన బాధ్యత, ఆవశ్యకత మనందరిపైనా వుందని మాత్రం మరొకసారి నేను మీద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. అభివృద్ధిపై శ్రద్ధ, నియంత్రణ లేనటువంటి అధికారులు వున్నంతకాలం, అటువంటి అధికారులపై ప్రభుత్వం నామమాత్రపు చర్య లు తీసుకున్నంతకాలం ఈ పరిస్థితే వుంటుంది. కాబట్టి ఖచ్చితంగా నియంత్రణ విషయంలో ప్రభుత్వం, అధికారులు కఠిన నిర్ణయాలు తీసుకుంటేనే తప్ప, ప్రభుత్వం కేటాయించిన నిధులు పూర్తి స్థాయిలో ఉపయోగపడవు. సభ్యులు, శ్రీ బి.చంగల్‌రాయుడు గారు నిన్న చెప్పిన విధంగా ఇ.బి.సి. స్కాలర్‌షిప్పు తీసుకుని చదువుకుని, మండలి సభ్యునిగా గెలిచినటువంటి మా మిత్రుడు సభకు హాజరు కాలేదు. ఆయన మా సీనియర్. ఆయన ఇంకో విషయం కూడా నిన్న ప్రస్తావించారు. ఏమిటంటే ఇ.బి.సి. స్కాలర్ షిప్పు తీసుకుని ఈరోజు ఇంకొక వ్యక్తి ఉన్నతస్థాయికి పోయాడని, మిడిల్ క్లాస్ ఫ్యామిలీలో పుట్టి, ఎంతో కష్టపడి, ఉన్నతస్థాయికి చేరి, అభివృద్ధి చెంది, ఈ రోజు రాష్ట్రానికి, దేశంలో అందరికి కూడా ఆదర్శప్రాయంగా నిలిచారని ఆయన గారు మా నాయకుడిని గుర్తించినందుకు, నేను మండలి సభ్యుడైన శ్రీ బి.చంగల్‌రాయుడు గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

(సభలో నవ్వులు, చప్పట్లు )

అంటే మా నాయకుడు ఇ.బి.సి. స్కాలర్‌షిప్పు తీసుకుని కూడా, ఈరోజు అందరికి ఆదర్శప్రాయుడుగా ఎదిగాడని, శ్రీ బి.చంగల్‌రాయుడు గారు గుర్తించినాడు కాబట్టి మా నాయకుడి తరుపున ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అందరికి ఆదర్శప్రాయుడైనాడు, మా నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారని నేను మరొకసారి సభకు తెలియజేస్తున్నాను. ఒక మిడిల్ క్లాస్ ఫ్యామిలీ నుండి వచ్చిన వ్యక్తి అంతటి స్థాయికి చేరడం అందరం గర్వించదగ్గ విషయం. ఈ రోజు వెల్ఫేర్ హాస్టళ్లల్లో విద్యార్థులకు డబ్బులిస్తున్నప్పటికి కూడా విద్యార్థులు ఆరోగ్య విషయంలో ఇబ్బందులు పడుతున్నారు. వారికి ఐదు వందల రూపాయలు ఇవ్వాలని ప్రపోజల్ పంపినప్పటికి కూడా, వారికి పూర్తి స్థాయిలో వైద్యం అందడం లేదు. ఇంతకు ముందు తెలుగు దేశం పార్టీ అధికారంలో వున్న సమయాన వున్నటువంటి ఐ కార్డ్స్‌ను రద్దు చేసారు. విద్యార్థులకు

ఐ కార్డ్స్‌ను తిరిగి పునరుద్దరించి, ఆరోగ్య పరంగా విద్యార్థులకు సహాయం చేయాల్సి వుంది. అదే విధంగా ఫీజు రీ ఎంబర్స్‌మెంటు కూడా ఖచ్చితంగా విద్యార్థులకు ఈ ఫైనాన్షియల్ ఇయర్ లోపల చెల్లించే ఏర్పాటు చేయాలి. అప్పుడే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. ఎన్నికల కోసం ప్రభుత్వం హామీలిస్తుందనేటటువంటి అనుమానాలు ప్రజల్లో రాకుండావుండేందుకు ప్రభుత్వం చర్యలు ముందుగానే చేపట్టాలని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN : Reply by the Minister for School Education will be taken up tomorrow.

Now the House is adjourned to meet again at 10.a.m. on Wednesday, the 4th December, 2008.

(The House then adjourned at 1.30. p.m. to meet again at 10.a.m. on Wednesday, the 4th December, 2008).